సూర్య
www.suryaa.com
# విలేకరులు కావలెను
ఖమ్మం జిల్లాలో
మధిర రూరల్, ఖమ్మం రూరల్, సత్తుపల్లి ఆర్సీ,తల్లాడ
ఆసక్తి కలవారు సంప్రదించాల్సిన అడ్రెస్ :
సత్యనారాయణ, ఖమ్మం సూర్య బ్యూరో, సెల్ : 91820 39525

సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...




గురువారం 5, సెప్టెంబర్ 2024 8 పేజీలు



# ఆలీ బాబా తాయత్తు వైద్యులు

- ప్రభుత్వ వైద్యంపై నమ్మకం కరువు
- తాయత్తు వైద్యం వైపు రోగుల చూపు
- పుట్ట గొడుగులగా పుట్టుకొస్తున్న ఆర్ ఎంపి వైద్యులు.
- శంకర్ దాదా ఎంబిబిఎస్ అంటే వీరే..
- కార్పొరేట్ హాస్పిటల్ ను మించిపోతున్న ఆర్ఎంపీల ఆగడాలు...!

కరకగూడెం , సూర్య (మేజర్ న్యూస్)- మండలంలో వైరల్ జ్వరాలు, డెంగ్యూ కేసులు ఎక్కువగా నమోదు అవుతుండడంతో వైద్యం వ్యాపారంగా మారింది. ఎక్కడ చూసినా కమీషన్లు, పంపకాల మాటలే వినిపిస్తున్నాయి. గత నెల రోజులుగా మండలంలోని అన్ని గ్రామాల్లో వైద్యం పేరుతో ఆర్ఎంపీ, పీఎంపీ లు అందినకాడికి దండుకునే పనిలో నిమగ్నమైన్నారు. ప్రభుత్వ వైద్యసేవలపై నమ్మకం లేని కొంతమంది ప్రజలు ప్రయివేటు ఆసుపత్రుల వైపు పరుగులు తీస్తుండడంతో వైద్య వ్యాపారానికి ఢోకా లేకుండా పోయింది. దీంతో తాయత్తు శంకర్ దాదాల వైద్యానికి అడ్డు అదుపు లేకుండా పోయిందనే చెప్పవచ్చు. మండల కేంద్రంలోని పలు ఆర్ ఎంపి ప్రథమ చికిత్స కేంద్రాలు శంకర్ దాదా ఎంబిబిఎస్ అనే బోర్డు తప్ప మిగతా భూత వైద్యం కూడా చేస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. 2లో





# కిన్నెరసాని ముర్రేడు వాగుల మధ్య చిక్కుకున్న ఏడుగురు పశువుల కాపరులు

- బయటకు తెచ్చేందుకు సోంపల్లి చేరుకున్న పోలీసులు
- కిన్నెరసాని గేట్లను ఆపి బాధితులను కాపాడేందుకు అధికారుల చర్యలు
- రాత్రి 9:30 గంటలకు ఆరుగురు వ్యక్తులు సురక్షితం, మరొకరి కోసం గాలిస్తున్న అధికారులు

పాల్వంచ, సూర్య (మేజర్న్యూస్) – మండల పరిధిలోని దంతల బోరు గంగాదేవి గొప్ప గ్రామాలకు చెందిన పశువుల కాపరులు 7 మంది కిన్నెరసాని ముర్రేడు వాగుల మధ్య చిక్కుకుని బయటకు రాలేకపోయారు. ఉదయమే పశువులను తోలుకొని నదిలో నీళ్లు లేని సమయంలో పశువులను మేపటానికి వెళ్లారు.
2వ పేజీలో...





# అదనపు కలెక్టర్‌గా పి. శ్రీజ

ఖమ్మం, సూర్య బ్యూరో : ఖమ్మం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా పి. శ్రీజ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేసి భాధ్యత లు స్వీకరించారు



# మున్నేరు వరద ప్రభావిత ప్రాంతాలలో జిల్లా అధికారుల పనితీరు అద్భుతం

## వరద బాధితుల ఖాతాల్లో ఆర్థికసాయం : వ్యవసాయ మంత్రి తుమ్మల

ఖమ్మం, సూర్య బ్యూరో సెప్టెంబర్ 4 : మున్నేరు వరద ప్రభావిత ప్రాంతాలలో ప్రాంతాల్లో జిల్లా అధికారులు యుద్ధ ప్రాతిపదికగా శానిటైజింగ్, మరియు వరద బాధితులకు అంకితభావంతో సహాయ సహకారాలు అందించి సహకరించిన జిల్లా అధికారులను కొనియాడారు. ఖమ్మం నగరంలో శానిటేషన్ ప్రక్రియపూర్తికావస్తుండడంతో సాధారణపరిస్థితులు నెలకొంటున్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రితుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం ఖమ్మంలోని నగర కార్పొరేషన్ కార్యాలయంలోజరిగిన విలేకరుల సమావేశంలో చెప్పారు. 2వ పేజీలో...



# వరద భాదితులకు మిత్రా ఫౌండేషన్ అపన్నహస్తం

## పది లక్షల రూపాయల విరాళం

ఖమ్మం (సూర్య బ్యూరో): 10,00,000 రూపాయల విలువ గల నిత్యావసర వస్తువులు అందజేయుటకు ముందుకు వచ్చిన మిత్రా ఫౌండేషన్ చైర్మన్ కురువెళ్ల ప్రవీణ్ కుమార్... మిత్ర ఫౌండేషన్ చొరవ సేవా కార్యక్రమాల్లో ముందుండే మిత్ర ఫౌండేషన్ విపత్తు సహాయంలో 2వ పేజీలో...

# కిన్నెరసాని ముర్రేడు వాగుల మధ్య చిక్కుకున్న ఆరుగురు పశువుల కాపరులు

మొదటి పేజీ తరువాయి







మధ్యాహ్నం నుండి కిన్నెరసాని గేట్లు ఎత్తేయడంతో అనుకోని విధంగా వరద చుట్టుముట్టింది.దీంతో వారు ఒకవైపు ముర్రేడు మరొకవైపు కిన్నెరసాని నదుల మధ్య చిక్కుకోవడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న వారు వాట్సాప్‌లలో సమాచారం పెట్టడం ద్వారా అధికారులకు తెలిసి పోలీసులు రెవెన్యూ సిబ్బంది ఉన్నతాధికారులు సోంపల్లి గ్రామానికి చేరుకొని వారిని కాపాడేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఇందులో భాగంగా ముందు కిన్నెరసాని గేట్లను ఆపినట్లు తెలిసింది. అయినా సరే కిన్నెరసాని నది నీరు తగ్గేందుకు ఇంకా రెండు గంటల సమయం సుమారు 9 గంటల ప్రాంతానికి వరద తగ్గే అవకాశం ఉంది ఆ తర్వాతనే పశువుల కాపరులను కాపాడేందుకు వీలు కలుగుతుంది. ఇందుకోసం రెవెన్యూ పోలీస్ సిబ్బంది తీవ్రంగా సోంపల్లిలోనే ఉండి బాధితులను బయటకు తెచ్చేందుకు కృషి చేస్తున్నారు.

**ఆరుగురు సేఫ్...**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం దంతెలబోర పంచాయతీ పరిధిలోని పశువుల కాపరులు మొర్రేడువాగు–కిన్నెరసాని వాగు ల మధ్య లో చిక్కుకొన్నారు. ఐతే అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. రాత్రి 9:30 గంటలకు ఆరుగురు వ్యక్తులను సురక్షితంగా బయటికి తీసుకొచ్చారు. కాగా మరొకరి కోసం గాలిస్తున్నరు.

## పాల్వంచలో పేకాడుతున్న ఆరుగురు అరెస్టు

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** పట్టణంలోని బొల్లోరి గూడెం లోని ఓ ఇంటిలో పేకాడుతున్నారనే సమాచారంతో టౌన్ ఎస్ఐ సుమన్ బుధవారం దాడులు నిర్వహించారు. పేకాడు తున్న ఆరుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ 13, 800 నగదు తో పాటు 5 సెల్ ఫోన్ లను సీజ్ చేశారు. ఈ మే రకు ఆరుగురుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# వరద భాదితులకు మిత్రా ఫౌండేషన్ అపన్నహస్తం

మొదటి పేజీ తరువాయి

మిత్ర ఫౌండేషన్ పాత్ర మానవ సేవే మాధవ అనే సూక్తిని పుణికి పుచ్చుకున్న ఖమ్మం మిత్ర ఫౌండేషన్, మిత్రా మిత్ర బృందం . గతంలో మిత్ర ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు మిత్ర ఫౌండేషన్, మిత్ర మిత్ర బృందం అనేక సంవత్సరాలుగా స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు సహాయం అందిస్తోంది. గతంలో భద్రాచలం వరద భాదితుల సహాయర్థం 11 లక్షల రూపాయల విరాళాన్ని అందజేయడం జరిగినది. అలాగే కరోనా మహమ్మారి సమయంలో, మరియు అనేక విపత్తుల సమయంలోనూ ఈ సంస్థలు తమ సేవలను నిరంతరాయంగా అందించాయి. వ్యాపారాలు, ఉద్యోగాలు కొనసాగిస్తూనే ఈ కష్టకాలంలో ప్రజలకు భరోసా ఇస్తున్నారు.

**రాబోయే రోజుల్లో మరిన్నిసేవా కార్యక్రమాలు**

రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి, ఇంకా ఎక్కువ మంది బాధితులను ఆదుకునేందుకు మిత్ర ఫౌండేషన్ కట్టుబడి ఉందని చైర్మన్ కురువెళ్ల ప్రవీణ్ కుమార్ తెలిపారు. తమ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు కొనసాగించడానికి స్థానిక ప్రజలు నుంచి అందుతున్న మద్దతు ఎంతో ప్రశంసనీయం అన్నారు. భవిష్యత్తులో మరింత సమర్థవంతమైన సేవలను అందించేందుకు ప్రయత్నిస్తున్నామని ప్రత్యేకించి విద్య, వైద్య మరియు పర్యావరణ పరిరక్షణ వంటి కీలక రంగాల్లో మిత్ర ఫౌండేషన్ సేవలు చేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మిత్ర ఫౌండేషన్ సభ్యులు చారుగుండ్ల రవి కుమార్, పాలవరపు శ్రీనివాస్, చెరుకూరి యుగేందర్, మహంకాళి నగేష్, రంగా శ్రీనివాస రావు, మైలవరపు సతీష్, ఆత్మకూరి రామారావు,గోళ్ల అవినాష్, కార్పొరేటర్ మాటేటి నాగేశ్వరరావు, చొక్కవరపు నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలీ బాబా తాయత్తు వైద్యులు

మొదటి పేజీ తరువాయి

మమ్మల్ని ఎవరు అడుగుతారు అందరికీ మీ కమిషన్ ఇస్తున్నామని బయట ఆరోపణలు.

**పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఆర్ఎంపీ, పీఎంపీలు**

వర్షాకాలం వచ్చిందంటే సీజనల్ వ్యాధులతో పాటు, దోమల వల్ల సంక్రమించే డెంగ్యూ, మలేరియా వ్యాధుల వ్యాప్తి పెరిగి పల్లెలు మంచం పడుతున్నాయి. మలేరియా డెంగు జ్వరాలు వస్తే రూ 8, వేల నుండి రూ 10వేలు వరకు వసూలు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇదే అదనుగా భావించి కొత్త కొత్త వైద్యం నేర్చుకున్న కొందరు ఆర్ఎంపీ, పిఎంపీ లు సైతం పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నారు. నిబంధనలు పాటించకుండా వైద్యాధికారులు కమీషన్లు తీసుకుని అనుమతులు ఇస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామాల్లో సైతం వందల సంఖ్యలో ఆర్ఎంపీలు, పీఎంపీలు ఉన్నారు. ప్రాథమిక చికిత్స అందించాల్సిన ఆర్ఎంపీ, పిఎంపి వైద్యులే ఇంజక్షన్లు, గ్లూకోజ్,హై డోస్ యాంటీబయాటిక్స్ ఇస్తూ డబ్బులు రోగాల బారిన పడిన ప్రజల నుంచి ఇష్టారీతిన దబ్బులు దండుకుంటున్నారు. రెండు, మూడు రోజుల తర్వాత కూడా వ్యాధి నయం కాని పక్షంలో రోగిని ప్రైవేటు ఆసుపత్రులకు రిఫర్ చేస్తుండటంతో అసలు ఇక్కడే అసలు కథ మొదలవుతుంది. పేషెంట్‌ను రిఫర్ చేసే సమయంలో ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రులు ఆర్ఎంపీ, పీఎంపీలకు ఫీజులో 50 శాతం కమీషన్ ఇస్తాయనేది బహిరంగ రహస్యమే. తాము చెప్పిన ఆసుపత్రికి కాకుండా మరో ఆసుపత్రికి వెళితే స్థానికంగా వైద్యం అందించమని ఆర్ఎంపీ, పీఎంపీ బెదిరించడమే కాకుండా వ్యాధి బారిన పడిన ఆయా రోగులకు చికిత్స అందించడానికి నిరాకరిస్తుండడం గమనార్హం..

**నమ్మకం కోల్పోయిన ప్రభుత్వ వైద్యం....**

సాధారణంగా ప్రభుత్వ వైద్యం అంటే గ్లూకోజ్, పారాసిటమాల్ గోలి అనే నానుడి లేకపోలేదు... ప్రభుత్వ వైద్యశాలలో సిబ్బంది తీరు రోగిపై వారి అసహ్య దృష్టి , చిదరించుకోవడం వల్ల రోగులు ప్రభుత్వ వైద్యానికి దూరం అవుతున్నారని చెప్పవచ్చు... ఏ చిన్న వైద్యానికి అయిన మణుగూరు కానీ భద్రాచలం కానీ పంపివ్వడం ఆనవాయితీ అవుతుంది... ఎవరైనా అడిగితే 108 సేవలను వాడుకోవాలి కదా అని చెప్పే ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది మూలంగా ప్రజలకు అసహనం కలగడం సహజమేనని పలువురు విమర్శలు చేస్తున్నారు.

# మున్నేరు వరద ప్రభావిత ప్రాంతాలలో జిల్లా అధికారుల పనితీరు అద్భుతం







మొదటి పేజీ తరువాయి

నగరంలోని 10 డివిజన్లలో ముమ్మరంగాశానిటేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. గురువారం నుంచి ఆర్థిక సాయాన్నికూడా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఒకటి రెండు రోజులు ఈకార్యక్రమాలు పూర్తి అవుతాయని అన్నారు. నిత్యావసరవస్తువులైన పప్పు, ఉప్పు నూనె ,బియ్యం, ఉల్లిపాయలు, కూరగాయలు, పాల ప్యాకెట్లు ,మరియు బట్టలు, దుప్పట్లు పంపిణీచేస్తున్నామని తెలిపారు. కరెంట్ను కూడా పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు.సర్టిఫి కెట్స్, ఇతర డాక్యుమెంట్లు పోయిన వారికి హెల్ప్ లైన్ ఏర్పాటు చేసి, వారి నుంచి వివరాలుతెలుసుకుని, అందజేస్తా మన్నారు. స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి పని చేస్తున్నాయని,కొంత మంది ఆర్థిక సాయం కూడా అందజేస్తున్నారని పేర్కొన్నారు. అన్నీ కాలనీల్లో మెడికల్ క్యాంప్ లు పెట్టి, అంటురోగాలు ప్రబలకుండా చర్యలుతీసుకున్నామనిఅన్నారు.పోలీసులందర్నీ కూడా సహాయ కార్య క్రమాల్లో భాగస్వాములను చేయడంజరిగిందన్నారు సత్వరమే స్పందించడం వల్లనే ప్రాణహాని లేకుండా చూడగలిగామని తెలిపారు.జిల్లాలో 158 ఆర్ రోడ్లు దెబ్బతిన్నాయని చెప్పారు. బ్రిడ్జీలు కూడా దెబ్బతిన్నాయని, వాటినిచెక్ చేపించి, రిపేర్లు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో మేయర్ పునుకొల్లు నీరజ,జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య ,అదనపు కలెక్టర్ పి. శ్రీజ,తదితరులు వున్నారు.

# ప్రశాంతంగా వైరా మండల ఆర్యవైశ్య ఎన్నిక

**ఓటు వేసేందుకు తరలివచ్చిన ఆర్యవైశ్యులు**

**142 ఓట్ల మెజార్టీతో మెట్టపల్లి కిరణ్ కుమార్ గెలుపు**

**అంగరంగ వైభవంగా విజయోత్సవ ర్యాలీ**









**వైరాసూర్యమేజర్ న్యూస్:** వైరా మండల ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు బుధ వారం ప్రశాంతంగా ముగిశా యి.. మూడు దశాబ్దాల తర్వాత ఎన్నిక జరగటంతో వైరా పోలీసు లు బందోబస్తును ఏర్పాటు చేశారు. వృద్ధులు సైతం వాహనాల్లో వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు మొత్తం 600కు పైగా ఓట్లు ఉండగా 388 ఓట్లు పోలయ్యాయి ప్రత్యర్థి మెట్టపల్లి రాఘవరావుకు 123 ఓట్లు దక్కించుకున్నాడు గెలుపొందిన 265 ఓట్లు పోలయ్యాయి 142 ఓట్లు మెజార్టీతో మిట్టపల్లి కిరణ్ కుమార్ గెలుపొందాడు ఆర్యవైశ్య సామాజిక వర్గంలో గత నాలుగు దశాబ్దాలుగా ఆ సామాజిక వర్గంలో ఎవరికి కష్టం వచ్చినా ఇంటి పెద్దగా ఉంటూ సమస్య పరిష్కారం చేస్తూ పెద్దాయనగా పిలవబ డుతూ ఉన్న ప్రస్తుత వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు తో పాటు పలువురు పెద్దల ఆశీస్సులు కూడా మెట్ట పల్లి కిరణ్ కుమార్ కు ఉండటం తో పాటు వాసవి యూత్ సభ్యుల చేస్తున్న సేవా కార్యక్రమాలను ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు ఓటర్లు గుర్తించి మిట్టపల్లి కిరణ్ కుమార్ ను గెలుపు పీఠం అధిరోహిం చేందుకు దోహద పడ్డారని వార్తలు కూడా వినిపిస్తున్నాయి ఎన్నికల నిర్వహణ అధికారులు మిట్టపల్లి కిరణ్ కుమార్కు నియామక పత్రాన్ని అందజే శారు. అనంతరం కిరణ్ కుమార్‌ను వనమా విశ్వేశ్వరరావును ఆర్యవైశ్యులు గజమాల తో సత్కరించారు అంతేకాక వాసవి కన్యకా పరమేశ్వరి ఫంక్షన్ హాల్ నుండి రింగ్ రోడ్ సెంటర్ మధిర రోడ్డు వరకు భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు మిట్టపల్లి కిరణ్ కుమార్ ఆర్యవైశ్య సంఘం వైరా మండల అధ్యక్షునిగా ఎన్నిక కావడం పట్ల వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ హర్షం వ్యక్తం చేస్తూ శాలువాతో సత్కరించారు అంతేకాక వైరా రింగ్ రోడ్ సెంటర్ నందు బీఆర్ఎస్ పార్టీ వైరా పట్టణ అధ్యక్షులు మద్దెల రవి మాదినేని ప్రసాద్ లు శాలువాతో కిరణ్ సన్మానించారు అంతేకాక అన్ని పార్టీల నాయకులు కార్యకర్తలు కిరణ్ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

సూర్య
www.suryaa.com
గురువారం 5, సెప్టెంబర్ 2024

## వరద ముంపు వార్డులను పరిశీలించిన ఎమ్మెల్యే కోరం, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి





### బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి జలమలయమైన ఇల్లందు పట్టణం

### ప్రభుత్వం ఆధ్వర్యంలో పునరవాస కేంద్రాలు ఏర్పాటు

**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ఇల్లందు పట్టణంలోని 3,5,20 వార్డులు జలమయమయ్యాయి. ప్రజల అవస్థలను తెలుసుకునేందుకు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు ఆయా వార్డులో పర్యటించారు. ఇళ్లలోకి నీరు చేరి వంట చేసుకోవడానికి ఇబ్బంది పడుతున్న ఆయా వార్డుల ప్రజలకు ప్రభుత్వం ఆధ్వర్యంలో భోజనాలు ఏర్పాటు చేశారు. లోతట్టు ప్రాంతాలను ప్రజలను పునారవాస కేంద్రాలకు అధికారులు తరలించారు. పునరవాస కేంద్రాలు లోతట్టు ప్రాంతాలను ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు లు పరిశీలించారు. ఈ సందర్భంగా పునరావాస కేంద్రాల్లో ఉన్నవారికి ధైర్యం, భరోసా కల్పించారు. యధాస్థితికి వచ్చేవరకు పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రజలకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. సకాలంలో బుగ్గ వాగు ప్రక్షాళన చేయకపోతే ఇంతటి భారీ వర్షానికి బుగ్గ వాగు లోతట్టు ప్రాంతాల్లో భారీ నష్టం జరిగి ఉండేదని అభిప్రాయపడ్డారు. ముందుచూపుతో బుగ్గ వాగు ప్రక్షాళన చేపించాం కాబట్టే ఇంతటి భారీ వర్షాన్ని కూడా ఏలాంటి నష్టం జరగలేదని తెలిపారు. భారీ వర్షాలలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు డేనియల్, మున్సిపల్ కమిషనర్ యాదగిరి, ఎమ్మార్వో రవి , సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ , మేనేజర్ అంకు షావలి , మున్సిపల్ డి ఈ. మురళి , ఏ ఈ కుమార్ స్వామి, శానిటరీ ఇన్వెక్టర్ రాధాకృష్ణ , మున్సిపల్ కౌన్సిలర్లు ఎలమందల వీణ, మొగిలి లక్ష్మి, పత్తి స్వప్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పింగళి నరేష్, మహబూబ్, మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, బంకు శీను , పడిదల నవీన్, గోచికొండ శ్రీదేవి సత్యనారాయణ, పెద్దినేని హరినాథ్ బాబు , అక్కపల్లి సతీష్, పెద్దనేని ఆర్కే , సునీత, మున్సిపల్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ముంపు ప్రాంతాలను, పలు కుటుంబాలను విమర్శించిన మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు





**అశ్వాపురం, సూర్య(మేజర్న్యూస్)–** మండల పరిధిలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు, ఇటీవల అకాల వర్షాల వల్ల నష్టపోయిన ముంపు ప్రాంతాలను , పలు కుటుంబాలను పరామర్శించారు. మండలంలో తుమ్మలచెరువు గ్రామంలోని తాటి కృష్ణ కుమారుడు తాటి ప్రసాద్ ఇటీవల ట్రాక్టర్ ప్రమాదంలో దుర్మరణం చెందిన కుటుంబాన్ని, అనంతరం వెంకటాపురం గ్రామంలో ఇటీవల వచ్చినటువంటి భారీ వర్షాలకు వరద ప్రవాహంలో కొట్టుకొని పోయిన మృతిచెందిన కల్లూరి నీలమయ్య, తాటి ఆదెమ్మ ఆయాకుటుంబాలను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని అందించి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించారు. తదుపరిగొంది గూడెం గ్రామ పంచాయతీలో ఇసుక వాగు ఉధృతిలో కొట్టుకొని పోయిన ఆటో యజమానులను పరామర్శించి మనోధైర్యం చెప్పారు. వారికి పార్టీ కేంద్ర నాయకత్వానికి విషయాన్ని తెలియజేసి ఆర్థిక సహాయం అందించడానికి ప్రయత్నిస్తానన్నారు. అదేవిధంగాఇసుక వాగు బ్రిడ్జిని సందర్శించి అర్ధాంతరంగా నిలిపివేసిన పనుల్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసి గూడెం లకు గట్టిగా వరదలు వస్తే ఈ బ్రిడ్జి లేకపోవడం వల్ల చాలా ఇబ్బందులు పడ్డారని ఈ బ్రిడ్జిని గత ప్రభుత్వం కేసీఆర్ హయాంలో తాను నిధులు తీసుకువచ్చి మంజూరు చేపించారని కానీ ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత నిధులు కేటాయించక పోవడంతో ఈ పనిని అర్ధాంతరంగా నిలిపి వేశారని అన్నారు. ఇకనైనా తాను మంజూరు చేపించిన గొందిగూడెం ఇసుక వాగు బ్రిడ్జిని అలాగే తుమ్మలచెరువు లోతు వాగు బ్రిడ్జిని తక్షణమే పనులు పనులు ప్రారంభించి పూర్తి చేసి గిరిజనుల కష్టాలను తీర్చాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి రూ 20 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో ,మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి, మాజీ ఎంపీపీ కొలుమల్లారెడ్డి సీనియర్ నాయకులు జాలే రామకృష్ణారెడ్డి సూదిరెడ్డి గోపిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్లు మేడవరపు సుధీర్ ,భూక్య చందులాల్, మాజీ సర్పంచులు బండ్ల సంధ్యారాణి,మడకం సాదు పర్సిక సూరిబాబు, కల్లేటి నరసింహారావు, మాజీ ఎంపిటిసిలు తాటి పూజిత,బొర్రా శ్రీనుబాబు, గొర్రె ముచ్చు వెంకటరమణ,నాయకులు మిట్ట క%శీ%టి సురేందర్ రెడ్డి,తాటి ఈశ్వర్,తాటి వెంకటేశ్వర్లు, సోయం శ్రీను,సోయం శ్రీను,కాటబోయిన గంగయ్య,కుర్సం నరసింహారావు, ఉప్పునూతల మహేష్, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పేదలు సీఎం సహాయనిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



### అనర్హత ఆస్పత్రుల బాధితులపై ప్రభుత్వం పునరాలోచించాలి

### ఆస్పత్రి బిల్లుపై యాభై శాతం చెల్లింపుకోసం ప్రభుత్వంపై వత్తిడి తెస్తున్నా

### కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు

### లబ్దిదారులకు రూ.57.35లక్షల విలువచేసే చెక్కులు అందించిన ఎమ్మెల్యే

**కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)–** జబ్బులబారినపడి వైద్యం చేయించుకున్న పేదలకు ప్రభుత్వం అమలుచేస్తున్న సిఎం సహాయనిధి ఒక భరోసా అని, ఈ అవకాశాన్ని పెదలు సద్వినియోగం చేసుకోవాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. ఎమ్మెల్యే సిఫారసుతో 24 మంది లబ్దిదారులకు రెండో దఫా మంజూరైన రూ.57.35లక్షల విలువచేసే చెక్కులను సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో జరిగిన కార్యక్రమంలో బుధవారం ఆయన అందించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేస్తున్న సహాయ నిధి లబ్దిదారులకు ఒకింత నిరాశకు గురిచేస్తోందని, వైద్యం కోసం లక్షలు ఖర్చు చేసినప్పటికీ రూ.60 వేలు కటాఫ్ విధించి అంతకంటే తక్కువ చెల్లిస్తుండం సరిదికాదన్నారు. గత ప్రభుత్వం హయాంలో జరిగిన రిలీఫ్ ఫండ్ కుంభకోణం కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా 70కి పైగా ఆస్పత్రులను బ్లాక్ లిస్టులో ఉంచి ఆ ఆస్పత్రులనుంచి వచ్చిన బిల్లులను తిరస్కరిస్తుండటంతో పెదలు నష్టపోతున్నారని, అందుతున్న దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిశీలించి ఫండ్ మంజూరు చేయాలనీ, ఈ విషయమై ముఖ్యమంత్రికి లేఖ అందించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే సిఫారసు లేఖతో వస్తున్న దరఖాస్తులకు బిల్లులో యాభై శాతం మంజూరు చేసేవిదంగా ప్రభుత్వంపై వత్తిడి తెస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గనిగళ్ల వీరాస్వామి, జె గట్టయ్య పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో ఖాళీ సీట్లుకు ఆహ్వానం..

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న సీట్లకు ఆహ్వానం పలుకుతున్నట్లు బిసి గురుకులాల ఆర్సిఓ బ్యులారాణి, కళాశాల ప్రత్యేక అధికారి షేక్ బురాన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని టీటీడీ సత్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పురుషుల డిగ్రీ కళాశాలలో కొన్ని సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. బిఎస్సి (ఎంపీసీఎస్), డీఎస్సీ (ఎంపీసీ), బీఎస్సీ (బిజెడ్సి), బీకాం (సిఏ), బీకాం (జనరల్), బిఎ (హెచ్పిఎస్), కోర్సుల్లో ఖాళీగా ఉన్నాయని, కళాశాలలో విద్యార్థులకు విద్యతోపాటు వసతి, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫాంల సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈనెల 9 వ తేదీలోపు అన్నపురెడ్డిపల్లి కళాశాలలో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.

## ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షురాలు మేకల లతని పరామర్శించిన ఎం ఎస్ పి, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు



**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)–** అనారోగ్యంతో భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహాజన మహిళా జిల్లా అధ్యక్షురాలు మేకల లతను మంగళవారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా నాయకులు పరామర్శించి ఆమె ఆరోగ్య క్షేమాన్ని అడిగి తెలుసుకున్నారు... ఈ సందర్శించిన వారిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎంఎస్పి ఎంఆర్పిఎస్ అనుబంధ సంఘాల జిల్లా కన్వీనర్ నల్లగట్ల వెంకన్న మాదిగ, కో కన్వీనర్ వంగూర్ రామ్మూర్తి మాదిగ జిల్లా గౌరవాధ్యక్షులు కొత్తపల్లి సోమయ్య మాదిగ, బోయ జగన్నాథం మాదిగ ఎంఎస్పి ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులుగా అలవాల రాజా పెరియార్ మాదిగ,చెంగల గురునాథం మాదిగ బోయల వెంకటేశ్వర్ల మాదిగ ఇసంపల్లి కృష్ణ మాదిగ, చింతల మోహన్ రావు మాదిగ కొప్పుల తిరుపతి మాదిగ నల్లగట్ల తిరుపతి మాదిగ గంగాపురి శీను మాదిగ, మిర్యాల వెంకటేశ్వర్లు మాదిగ కొప్పుల మల్సూర్ మాదిగ జిల్లా కళామండలి నాయకులు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## గండగులపల్లి ఏకలవ్య పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ..





**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ ) –**మండల పరిధిలోని గండగులుపల్లి ఏకలవ్య పాఠశాలను అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న ప్రతి విభాగాన్ని కలయ తిరిగి పరిశీలించి ఉపాధ్యాయులు పాఠాలు బోధిస్తున్న విధానాన్ని ఆయన పరిశీలించారు ఈ క్రమంలోనే పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు మెరుగైన విద్య వసతులు కల్పించాలని పాఠశాల పారిశుధ్యంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని విద్యార్థినిలు రోగాల బారిన పడకుండా చూడాలని అన్నారు టాయిలెట్ సౌకర్యాలపై ఫిర్యాదులు అందితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు ఈ దిశలోనే భోజన విషయాలు నాణ్యమైన సరుకులను అందించాలని గుత్తేదారును మందలించారు అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బైబిల్ తరగతుల ముగింపు సందర్భంగా వృద్ధులకు బట్టల పంపిణీ



**పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) -** 5వ సంవత్సర వార్షికోత్సవ మహాసభ బైబిల్ తరగతుల ముగింపులో వృద్ధులకు వితంతువులకు నూతన వస్త్రములు (సుమారుగా 20 మందికి) పంపిణీ చేశారు. బుధవారం సివిటి పాల్వంచ, జె.బి.ఆర్.సి .మంచికంటినగర్ వారు నిర్వహించు.. బైబిల్ తరగతులు ప్రతిరోజు ఉదయం నాలుగు 4 గంటల నుండి 6 గంటల వరకు నాలుగేళ్ళను ముగించుకొని 5వ సంవత్సర వార్షికోత్సవంలోకి అడుగు పెడుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వృద్ధులకు వితంతువులకు నూతన వస్త్రములు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వై.షిభాదేవి డిప్యూటీ డైరెక్టర్ బిఓయుఐ ఉమెన్స్‌వింగ్ విశాఖపట్నం, తెలంగాణ ఏఐటిసిసి వైస్ ప్రెసిడెంట్ లక్ష్మీమోహన్, జాయింట్ సెక్రెటరీ కృప ఉపేందర్, ఎగ్జిక్యూటివ్ నెంబర్ జయనాగభూషణం, ఎఐటిసిసి జిల్లా ఉమెన్స్ ప్రెసిడెంట్ సునీత, జయప్రకాష్, సుదితాదేవి, జ్యోతిరాణి, అనితాదేవి, బైబిల్ కాలేజీ ప్రిన్సిపల్స్ బి.రవి, జోషి, మోహన్, సుధాకర్, డిస్టిక్ ఇంచార్జ్ మహేంద్ర, సుందర్‌రావు, విజయ్, దేవరాజు, జయప్రకాష్, శాంతి, సంతోష్, పాస్టర్ ఫెలోషిప్ కార్యదర్శి నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు..

## భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### సెల్ఫీల కోసం వాగులు, వంకలు, నదులు వద్దకు వెళ్లి ప్రమాదాలకు గురి కావొద్దు : ఎస్పీ రోహిత్ రాజు




**కొత్తగూడెం క్రైం, సూర్య (మేజర్‌న్యూస్) -** భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సెల్ఫీల కోసం వాగులు, వంకలు, నదులు వద్దకు వెళ్లి ప్రమాదాలకు గురి కావొద్దని జిల్లా ఎస్పి రోహిత్‌రాజు సూచించారు. వరద నీటితో నిండిపోయిన రోడ్లను దాటడానికి ప్రయత్నించవద్దని, వర్షాల కారణంగా రోడ్లు బురదమయంగా మారడంతో వాహనాల టైర్లు జారి ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉన్నందున వాహనదారులు నెమ్మదిగా తమ వాహనాలతో ప్రయాణించాలన్నారు. భద్రాచలం వద్ద గోదావరి నది పెరుగుతుందని, పరిసర ప్రాంత ప్రజలు అధికారుల సూచనలను పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. జిల్లా అధికార యంత్రాంగం సూచించిన సూచనలు మేరకు ఎప్పటికప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉంటూ అధికారులకు సహకరించాలని కోరారు. ఏదైనా ప్రమాదం ఎదురైతే వెంటనే డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసు వారి సహాయ సహకారాలు వినియోగించుకోవాలని, జిల్లా పోలీస్ శాఖ 24/7 ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు. ప్రజల రక్షణ కొరకు తప్పనిసరి పరిస్థితుల్లో పోలీసు వారు విధించిన ఆంక్షలును ఎవరైనా అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన ప్రకటనలో తెలిపారు.

## గోదావరి వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ

### జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్



**కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) -** గోదావరి నీటిమట్టం పెరగడంతో జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అధికారులను అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం గంట గంటకు పెరుగుతున్నందున బుధవారం మధ్యాహ్నం 12.58 లకు 43 అడుగులు చేరుకోవడంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను జారీచేశారు. భద్రాచలం వద్ద గోదావరి ఉధృతి అంచనాలను గమనిస్తూ ముంపు ప్రాంత వాసులను తక్షణం పునరావాస కేంద్రాలకు తరలించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు.

## ఎస్సీ గురుకుల సెక్రటరీ వెంటనే తొలగించాలి

### స్వేరోస్ రాష్ట్ర అధ్యక్షుడు చిలక బత్తిని వీరయ్య



**పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) -** రాష్ట్రంలో ఎప్పుడు లేనివిధంగా ఎస్సీ గురుకులం సెక్రటరీ అలుగు వర్షిని తప్పుడు నిర్ణయాలతో గురుకుల వ్యవస్థని సర్వనాశనం చేస్తుందని, ఎస్సి గురుకుల సెక్రటరీని వెంటనే తొలగించాలని స్వేరోస్ రాష్ట్ర అధ్యక్షుడు చిలక బత్తిని వీరయ్య డిమాండ్ చేశారు. నిన్న రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని గురుకుల పాఠశాలల నుండి 6000 మందిని ఏకపక్షంగా తొలగించడానికి స్వేరోస్ నెట్వర్క్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. పిల్లల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని వారిని కొనసాగించాల్సిందిగా కోరారు. బీసీ, గిరిజన గురుకులాలలో లేని నిర్ణయాలను ఎస్సీ గురుకులంలో అమలు చేయటం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము. సిఓఈ, సైనిక్ స్కూల్, ఫైన్ ఆర్ట్స్, క్రీడా అకాడమీలను తొలగించడం వెంటనే విరమించుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఎస్‌సి గురుకులాల్లో బ్రహ్మకుమారి ఆద్యాత్మిక సంస్థచే సైకాలాజిస్టు క్లాసులు నడిపించాలానే ఒప్పందాన్ని రద్దుచేసి అర్హులైన సైకాలాజిస్టు సీనియర్ ఉపాధ్యాయులచే క్లాసులు ఇప్పించాలన్నారు. స్పోర్ట్స్ అకాడమీని కొనసాగించాలని, నాణ్యమైన విద్యా, నాణ్యమైన ఆహారం అందించాలని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నడిగ్రీ కాలేజ్ లెక్చరర్స్‌ను, సిఓఈలో ఉన్న బెస్ట్ సీనియర్ ప్యాకల్టిని, సీనియర్ అసోసియేట్ ప్యాకల్టిని ఎసిటి, డిఈఓలను తొలగించిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాల్సిందిగా కోరారు. మంచి ఆరోగ్యం గురించి (పనేసియా హెల్త్ కమాండింగ్ సెంటర్ కొనసాగించాలని, గురుకుల స్కూల్స్‌కి సొంత భవనాలు కట్టించాలని, ఎస్సీ గురుకుల సెక్రటరీని వెంటనే తొలగించాలని, 6000 మంది టీచర్లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి ప్రభుత్వం దిగివచ్చేలా చేస్తామని హెచ్చరించారు.

## కళాకారుడు భాషను సన్మానించిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) -** ప్రజా కళాకారుడు అమరజీవి గద్దర్ పేరుతో తొర్రూర్‌లో నిర్వహించిన కళా ఉత్సవంలో పాల్వంచ కళాకారుడు ఎస్కే.భాషాకు బుధవారం గద్దర్ పేరుతో మెమొంటో అందజేశారు. తొలిసారిగా ప్రజాకవి గద్దర్ అవార్డు ప్రకటించిన గిద్ద గళం ఆధ్వర్యంలో తోర్రుర్‌లో నిర్వహించిన కళ సంసత్కృతిక ప్రోగ్రాంలో జ్యూనియర్ గద్దర్ ధూమ్ ధం కళాకారుడు ఎస్‌కె.భాషకు గిద్దె రామ్నారసయ్య, ప్రొఫెసర్ కసిమ్ చేతుల మీదుగా గద్దర్ అవార్డు ఇచ్చి ఘనంగా సత్కరించారు. గద్దర్ అవార్డు తీసుకొని పల్వంచకు విచ్చేసిన సందర్భంగా పాల్వంచ పూర్ణ టీ-స్టాల్ నందు ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో పులదండలతో శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు దండోరా శ్రీను, గొర్ల మోహన్‌రావు, దాసరి యకయ్య, కత్తి శ్రీను, పకలపటి రోశయ్య, కాంట్రాక్టర్ శోభన్‌బాబు, మెగాఫాన్స్ కాసిం, దేవిలాల్ ప్రిన్సిపాల్ తజుడిన్, టీ-స్టాల్ పూర్ణ, తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.

## తెగిన కాలువను పరిశీలించిన రెవెన్యూ, వ్యవసాయ శాఖాధికారులు





**చంద్రుగొండ, సూర్య (మేజర్‌న్యూస్) -** మండలపరిధిలోని మద్దుకూరు గ్రామశివారులో ఉన్న సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ కాలువను రెవిన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు బుధవారం పరిశీలించారు. మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కాలువకు గండి పడి పంట పొలాలు నీట మునిగాయి. దీంతో ఇరు శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించారు. నష్టపోయిన పంటల వివరాలను నమోదు చేసుకుని ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి జి.వినయ్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎస్కే.అక్బర్ బాబా, ఇరు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వారికి సాయం చేయాలి

### ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) -** ఆపదలో ఉన్నవారికి సాయం చేసే గుణం ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సీజనల్ వ్యాధులు, జ్వరాలతో కొత్తగూడెం ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సుమారు 150 మంది రోగులకు పాల్వంచ బాపూజీ నగర్ కు చెందిన యేసు కరుణ సువార్త మందిరం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బ్రెడ్, పండ్లు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేవా గుణాన్ని అలవర్చుకోవాలన్నారు. స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రోగులు సహకారం అందించడం పట్ల అభినందించారు. రానున్న రోజుల్లో మరిన్ని మంచి కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సేవా తత్పరత ప్రేమ కరుణ తోటివారిపట్ల సహాయ గుణం కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ సాబీర్‌పాషా, వార్డు కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, ధర్మరాజు, యూసఫ్, స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు ప్రభుదాస్, అడవికట్ల సురేష్, కొండ్లె రవి, పాస్టర్ సురేష్, కిరణ్, ఆర్.సంజీవ్ కుమార్, విజయ్, కాటయ్య మధు, శ్రీను, బబ్లు, దశరథ్, తదితరులు పాల్గొన్నారు.

## బండిపాడు స్టేజి వద్ద హై లెవెల్ వంతెన నిర్మించాలి!



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

కామేపల్లి మండలం బండిపాడు స్టేజి వద్ద బుగ్గ వాగుపై హై లెవెల్ వంతెన ప్రభుత్వం నిర్మించాలని యువకులు డిమాండ్ చేస్తున్నారు. ఖమ్మం మహబూబాబాద్ రెండు జిల్లాలను కలిపే ఈ మార్గం వర్షాకాలంలో చిన్న తేలికపాటి వర్షానికి కూడా నీరు బ్రిడ్జి పైనుంచి ప్రవహిస్తునడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతున్నది ఎన్నిసార్లు ప్రభుత్వానికి విన్నవించుకున్న ఈ బ్రిడ్జిని పట్టించుకున్న పాపాన పోలేదు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి బుగ్గ వాగు పై హై లెవెల్ వంతెన నిర్మించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## వరద బాధితులకు వాసవి బజన బృందం చేయుత





**వైరా.సూర్యమేజర్ న్యూస్:ు**

ఖమ్మం వరద బాధితుల సహాయార్థం వైరా వాసవి నటరాజ భజన బృందం సభ్యులు 25 కేజీల బియ్యం, పాత బట్టలను వితరణ చేశారు. ఖమ్మం బివికె ట్రస్ట్ ద్వారా వరద బాధితులకు పంపిణీ చేయడానికి బుధవారం స్థానిక రామాలయంలో ఐద్వా వైరా పట్టణ కార్యదర్శి గుడిమెట్ల రజితకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏకధాటిగా కురిసిన భారీ వర్షాల వలన ఖమ్మం నగరంలోని మున్నేరు పొంగి వరద నీరు ఇళ్ళలోకి రావడం వలన సర్వం కోల్పోయి తీవ్రంగా నష్టపోయిన ప్రజలకు సహాయం చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మదినేని సునీత, భజన బృందం అధ్యక్షురాలు నూకల అన్నపూర్ణ, మిట్టపల్లి మహాలక్ష్మి, వాసవి బజన బృందం సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా పోషకాహార మాసోత్సవాలు



**వైరా సూర్య మేజర్ న్యూస్:-**

మండల పరిధిలోని అష్ణ గుర్తి గ్రామంలో గ్రామంలో అంగన్వాడి-1 కేంద్రంలో బుధవారం పోషకాహార వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రంలో ఉపాధ్యాయురాలు పని చేస్తున్న రమాదేవి మాట్లాడుతూ గర్భిణి స్త్రీలు రక్తహీనత లేకుండా పోషకాహారం తీసుకుంటే పుట్టే బిడ్డ ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు. గర్భిణీలకు, బాలింతలకు,పిల్లలకు తీసుకోవాల్సిన పోషకాహారం గురించి తెలియచేశారు. బిడ్డ పుట్టినప్పటి నుండి వేయించాల్సిన టీకాలన్ని సకాలంలో వేయించాలని అన్నారు. ఆరు నెలలపాటు తల్లి పాలతో పాటుగా అనుబంధ పోషకాహారాన్ని అందిస్తూ బిడ్డ ఎదుగుదల బాగా ఉండేలా చూసుకోవాలని అన్నారు. అంతేగాక పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. బిడ్డకు రెండేళ్లు నిండే వరకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో రమాదేవి తో పాటూ ఆయా శిరోమణి, గర్భిణీలు,బాలింతలు,పిల్లలు పాల్గొన్నారు.

# పొంగి పొర్లుతున్న చెరువులు, వాగులు

### - అత్యవసరమైతేనే బయటకు వెళ్లాలి,-కారేపల్లి రూరల్ సీఐ తిరుపతిరెడ్డి

### -వాగులు, చెరువులు చూసేందుకు ప్రజలేవరు వెళ్లవద్దు



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

జిల్లా వ్యాప్తంగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు, చెరువులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయని, వాటిని చూసేందుకుప్రజలేవరు బయటకు రావద్దని కారేపల్లి రూరల్ సీఐ తిరుపతిరెడ్డి అన్నారు. గత ఐదు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు గ్రామ పంచాయతీల పరిధిలో చిన్న, పెద్ద చెరువులు, వాగులు ప్రమాదకర స్థాయిలో నిండి పొంగి పొర్లుతున్నాయని చెరువులు, వాగులు, వంకలు చూసేందుకు ప్రజలు అధిక సంఖ్యలో వెళ్తున్నారని, సెల్ఫీ ఫోటోల మోజులో నీటి ప్రవాహంలో పడే ప్రమాదాలు వున్నాయని అన్నారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా భారీ వర్షం కురిసే ఆవకాశం వున్న నేపథ్యంలో చెరువులు, వాగుల వద్దకుప్రజలు వెళ్లవద్దని సూచించారు. వర్షాలకు వాగులు ఉగ్రరూపం దాల్చడంతో పలు గ్రామాలలో చెరువులు నిండి ప్రమాదకర స్థాయిలో వున్నాయనే విషయాన్ని ప్రజలు గ్రహించి అటువైపు వెళ్లకుండా వుండాలని సూచించారు.

## లో లెవెల్ బ్రిడ్జి పైనుండి ప్రమాదకరంగా పొంగి ప్రవహిస్తున్న బుగ్గవాగు

### -ఖమ్మం -మహబూబాద్ జిల్లాలకు నిలిచిన రాకపోకలు





**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఖమ్మం మహబూబాద్ ప్రధాన రహదారి బండిపాడు వద్ద లో లెవెల్ బ్రిడ్జి పైనుండి బుగ్గ వాగు ప్రమాదకరంగా పొంగి ప్రవహిస్తుఉండటంతో ఖమ్మం - మహబూబాద్ జిల్లాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. మండలంలోని బండిపాడు గ్రామ సమీపంలో ఉన్న బుగ్గ వాగు బుధవారం గతంలో ఎన్నడు లేని విధంగా పొంగి రహదారిపై ప్రవహించడంతో రెండు జిల్లాలకు ప్రయాణికుల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. బుగ్గ వాగు ఉధృతిని తహసిల్దార్ సుధాకర్, రుక్కి తండా గ్రామపంచాయతీ కార్యదర్శి రాజేష్ ,పంచాయతీ సిబ్బంది, ఐబీ అధికారులు తదితరులు పరిశీలించారు. వారు బుగ్గ వాగు వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకొని ప్రధాన రహదారికి ఇరువైపులా అడ్డంగా ట్రాక్టర్లు నిలిపివేశారు. ప్రజలు రైతులు ఎలాంటి పనులు చేయడానికి బయటకు వెళ్లొద్దని ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని తహసిల్దార్ సుధాకర్ విజ్ఞప్తి చేశారు. వారం రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు కుంటలు నిండి అలుగు పోస్తూ ఉండటంతో రైతులలో ఆనందం ఉప్పొంగుతుంది. భారీ వర్షాలకు మండలంలోని పలు గ్రామాల్లో పాఠశాల ఆవరణలలో వర్షం నీరు నిలిచిపోవడంతో అవి చిన్నపాటి చెరువులను తలపిస్తున్నాయి.

## గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

### - గురుకుల విద్యాసంస్థలలో ఉచిత వసతి, నాణ్యమైన విద్య
### - విద్యార్థినులు, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలి
### - ప్రిన్సిపాల్ డాక్టర్ కుర్మేటి శ్రీనివాసశర్మ



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి గ్రామ పరిధిలో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో మిగిలి పోయిన సీట్ల భర్తీ కోసం నేడు, రేపు(గురువారం, శుక్రవారాలలో) స్పాట్ అడ్మిషన్లు చేపట్టనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కుర్మేటి శ్రీనివాసశర్మ తెలిపారు. ఫిజికల్ సైన్సెస్ (బీఎస్సీ ఎంపిసిఎస్, ఎం.ఎస్.సి.ఎస్ మొదలగు గ్రూపులు), బికాం (బిఎ), బికాం(సిఎ), బిఎ(హెచ్ఈపి), లైఫ్ సైన్సెస్(బీఎస్సీ బి.జెడ్.సి, ఎం.జెడ్.సి) గ్రూపుల్లో మిగిలిన కొన్ని సీట్లను భర్తీ చేయడానికి స్పాట్ అడ్మిషన్ లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఉదయం 9:30 నుండి మద్దులపల్లి పరిధిలోని (ఎస్. బి.సి.ఇ ఇంజనీరింగ్ కాలేజీలో) నిర్వహించబడుతున్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల, ఖమ్మంలో స్పాట్ అడ్మిషన్ కోసం రిపోర్ట్ చేయాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శర్మ తెలిపారు. విద్యార్థులు తమ ఎస్.ఎస్.సి మార్కుల మెమో, ఇంటర్ మెమో, కుల ధృవీకరణ పత్రం, లేటెస్ట్ ఆదాయ ధృవీకరణ పత్రం, 5 నుండి 10 వ తరగతి చదివిన బోనఫైడ్ సర్టిఫికెట్, ఆధార్ కార్డ్, టి.సి, 5 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో హాజరై అడ్మిషన్ పొందాలని ప్రిన్సిపాల్ తెలిపారు. ఆయా కులాల కేటగిరీలో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయనున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థలు నాణ్యమైన విద్య నందిస్తున్నాయని అడ్మిషన్ పొందిన విద్యార్థినులకు ఉచిత పౌష్టికాహారం, వసతి, పుస్తకాలు, స్టేషనరీ, దుస్తులు సొసైటీ సమకూరుస్తుందని డాక్టర్ శర్మ తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

## మృతుల కుటుంబాలకు రూ. ఐదు లక్షల చొప్పున చెక్కుల పంపిణీ

### - అందజేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**సూర్య (మేజర్ న్యూస్):**

కూసుమంచి భారీ వర్షాలతో పోటెత్తిన వరదల్లో కొట్టుకుని పోయి మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన ఐదు లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియాను తెలంగాణ రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి బుధవారం అందజేశారు. కూసుమంచి మండలం నాయకన్ గూడెంలో వరదల్లో మృతిచెందిన షేక్ యాకుబ్, సైదాబీ దంపతుల కుటుంబాన్ని పరామర్శించి ఐదు లక్షల రూపాయల చొప్పున ఎక్స్ గ్రేషియా చెక్కులను వారి కుమా రులు ఎస్. కె. యూసుబ్, ఎస్. కె. షరీఫ్ లకు అంద జేశారు. మృతుల కుటుంబం కోరిక మేరకు కూసుమంచిలో ఇంటి స్థలం కేటాయిస్తామని మంత్రి తెలిపారు. ప్రభుత్వం మృతుల కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, స్థానిక సంస్థల అదన పు కలెక్టర్ పి. శ్రీజ, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, కూసుమంచి మండల తహసీల్దార్ సురేష్ కుమార్ నాయకులు జొన్నల గడ్డ రవికుమార్, బీష్మచారి, సుదీర్ రెడ్డి, కంచర్ల పవన్,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధిత జర్నలిస్టు కుటుంబాలకు చేయూత

- నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన టీయూడబ్ల్యూజే కమిటీ
- నిరాశ్రయ జర్నలిస్టు కుటుంబాలకు అండగా ఉంటాం
- జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ




**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
మున్నేరు వరద భీభత్సవానికి ఖమ్మం నగరంలోని పలు ప్రాంతాలు జలమయమై ప్రజలు తీవ్ర నష్టానికి గురయ్యారని, అందులో పలువురు జర్నలిస్టు కుటుంబాలు కూడా సర్వం కోల్పోయి నిరాశ్రయులయ్యారని అటువంటి జర్నలిస్టు కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవిలు కోరారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో నిరాశ్రయులైన పలువురు జర్నలిస్టు కుటుంబాలకు అండగా ఉండి ఆదుకోవాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ ఆదేశానుసారం టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ.. మున్నేరు ఉధృతకి నిరాశ్రయులైన జర్నలిస్టు కుటుంబాలకు అండగా ఉంటామని అధైర్యపడుద్దని అభయమిచ్చారు. గతంలో అనేక ఘటనలు జరిగినప్పుడు జర్నలిస్టుల కుటుంబాలకు తమ యూనియన్ అండగా నిలిచిందని తెలిపారు. ఆపద సమయంలో ఆదుకోవడమే టీజేఎఫ్ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, జిల్లా సహాయ కార్యదర్శి షేక్ జానీ పాషా, నగర అధ్యక్షులు యలమందల జగదీష్, జిల్లా నాయకులు ఉదయ్, మందుల ఉపేందర్, నగర అధ్యక్షులు బాలబత్తుల రాఘవ, శ్రీధర్ శర్మ, తిరుపతిరావు, కొరకొప్పుల రాంబాబు, బిక్కి గోపి, ముత్యాల కోటేశ్వరరావు, ఉత్కంఠం శ్రీనివాస్, మోహన్, జీవన్ రెడ్డి, కృష్ణారావు, ఇస్సంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, వెంకటేశ్వర్లు, సాయి, రవీందర్, బాబు, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు వివిసి ట్రస్ట్ రెండు లక్షల నలభై వేల రూపాయల చెక్కు అందజేత

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
మున్నేరు వరద బాధితుల సహాయార్థం తమ వంతు సహాయంగా వివిసి ట్రస్ట్ వారు వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు కు ఖమ్మం వరద బాధితుల సహాయార్థం 2.40,000 (రెండు లక్షల నలబై వేల) రూపాయల నగదు చెక్కును వి .వి. సి విద్యా సంస్థల యాజమాన్యం, అధ్యాపకులు విద్యార్థి విద్యార్థులు అందించారు.





ఖమ్మం వరద బాధితుల సహాయార్థం లక్ష రూపాయల నగదు చెక్కును అందజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చింతనిప్పు లాలయ్య.

## ముంపు బాధితులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుంది

### -ఎవరు అధైర్య పడవద్దు, -మంత్రి పొంగులేటి









**ఖమ్మం, సూర్య బ్యూరో సెప్టెంబర్ 4:**
ముంపు బాధితులను ప్రభుత్వం అన్నివిధాల ఆదుకుంటుందని, ఎవ్వరూ అధైర్య పడొద్దని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మంత్రి ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల, రామన్నపేట దానవాయిగూడెం గ్రామాల్లో వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించి బాధిత కుటుంబాలను పరామ ర్శించి వారికి భరోసా కల్పించారు. రహదారుల మరమ్మత్తులు, తక్షణ సహాయం, బాధితుల వివరాల సేకరణ పై అధికారులకు తగు సూచనలు చేశారు. నష్టపోయిన ప్రతి ఇం టికి సహాయం అందిస్తామన్నారు. అధి కారులు సర్వే ప్రక్రియ వెంటనే చేపట్టి, పూ ర్తి చేయాలన్నారు. సర్టిఫికెట్లు, పుస్తకాలు నష్టపోయిన వారికి తగు న్యాయం చేస్తామన్నారు. తడిసిన బియ్యం స్థానే సన్న బియ్యం అందిస్తామన్నారు. విద్యుత్ స్తంభాలు, తీగల మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ ధైర్యంగా ఉండాలని ప్రభుత్వం ఆదుకుంటుందని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఆర్డీవో జి. గణేష్, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సిహెచ్. స్వామి, మునిసిపల్ డిఇ ధరణి, అధికారులు, తదితరులు ఉన్నారు.

## రాష్ట్రంలో భారీ వర్షాలు ,వరదలను కేంద్రం జాతీయ విపత్తుగా పరిగణించాలి

### -మంత్రి పొంగులేటి











**ఖమ్మం, సూర్య బ్యూరో సెప్టెంబర్ 4:**
తెలంగాణ రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలను కేంద్రం జాతీయ విపత్తుగా పరిగణించాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మంత్రి నేలకొండపల్లి మండలం చెరువు మాధారం, కట్టుకాచారం, బుద్దారం, రామచంద్రాపురం, సుర్దేపల్లి, కొత్తూరు, కూసుమంచి మండలం తుమ్మల తాండ, పాలేరు, నాను తాండ, నర్సింహులగూడెం గ్రామాల్లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. ఇంటింటికి వెళ్లి నష్టాన్ని పరిశీలించారు. బాధిత కుటుంబాలను మంత్రి ఓదార్చారు. దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులను పరిశీలించారు. దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించి, అధికారులను చర్యలకై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారీ వర్షాలు, వరదల కారణంగా తెలంగాణాలోని పలు జిల్లాలు అతలాకుతలం అయ్యాయన్నారు. వాగులు, వంకలు పొర్లి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని, వేలాదిమంది కట్టుబట్టలతో మిగిలారని అన్నారు. గడిచిన100 సంవత్సరాల్లో ఈ ప్రాంతంలో ఇంత పెద్ద ఎత్తున వరదలు ఎప్పుడూ రాలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందన్నారు. సుమారు 5438 కోట్ల నష్టం వాటిల్లినట్లు ప్రాధమిక అంచనా ఉందని, రూ. 2 వేల కోట్ల తక్షణ సహాయం అందించాలని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం లేఖ వ్రాసిందని మంత్రి అన్నారు. తడిసిన ధాన్యం కనీస మద్దతు ధరకు కొంటామని, తడిసిన బియ్యం తీసుకొని సన్న బియ్యం ఇస్తామని ఆయన తెలిపారు. అధికారులు క్షేత్ర స్థాయిలో ఇంటింటికి తిరిగి జరిగిన నష్టంపై నివేదిక సిద్ధం చేయాలన్నారు. పంట నష్టంపై క్షేత్ర పరిశీలన చేయాలన్నారు. నష్టపోయిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ద్వారా పరిహారం అందుతుందని, కష్ట కాలంలో ప్రభుత్వం ఆదుకుంటుందని మంత్రి అన్నారు. నర్సింహులగూడెంలో బాధితులకు మంత్రి బియ్యం, నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఇర్రిగేషన్ ఇఇ వెంకటేశ్వర రావు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధిత డివిజన్లో మంత్రి తుమ్మల పర్యటన



**సూర్య ప్రతినిధి ఖమ్మం సెప్టెంబర్ 4**







వర్షంలో సై తం పర్యటిం చిన మంత్రి తుమ్మల నాగే శ్వరరావు బుధవారం కాల్వ ఒడ్డు సారధి నగర్‌లో వర్షంలో విస్తృతంగా పర్య టిస్తు వారి బాధలు తెలుసు కుంటూ సంబంధిత అధికారులకు తగు సూచనలు చేస్తూ సత్వరమే అట్టి పని అయ్యే విధముగా చూడాలని ఆదేశాలు జారీ చేస్తూ వరద బాధితులకు నిత్య వస్తువులు పంపిణీ చేశారు ఖమ్మం మున్సిపల్ కార్పొరే షన్ కార్యాల యంలో వరద బాధితుల కోసం ప్రభుత్వ సహాయ కిట్లు నిత్యావసర వస్తువులు, దుప్పట్లు, బెడ్ షీట్, ప్యాకింగ్ ల ను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.. పరిశీలించారు.

## ఎమ్మెల్యే జారెను కలిసిన సోషల్ వెల్ఫేర్ పార్ట్ టైం ఉద్యోగులు



**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )–** మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ క్యాంప్ కార్యాలయంలో బుధవారం సోషల్ వెల్ఫేర్ పార్ట్ టైం ఉద్యోగులు ఎమ్మెల్యే జారే ను కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఆయనకు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్ట్ టైం టీచర్స్ ను రాష్ట్రవ్యాప్తంగా విధుల నుండి తొలగించడం పై ఆవేదన వ్యక్తం చేశారు మరల తిరిగి టీచర్స్ ను విధులలకి తీసుకోవడానికి కృషి చేయాలని ఆయనను కోరారు స్పందించిన ఎం ఎల్ ఏ సమస్య పయిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

## మృతుల కుటుంబాలకు పరిహారం అందజేసిన ఎమ్మెల్యే



**టేకులపల్లి సూర్య ( మేజర్ న్యూస్)–** టేకులపల్లి మండలం లచ్చగూడెం గ్రామ నివాసులు గత మూడు రోజుల క్రితం రాయిపాడు సమీపంలోని కిన్నెరసాని వాగులో కొట్టుక పోయి ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. మృతుల కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం ఒక్కక్కరికి రూ.5 లక్షల చొప్పున రెండు కుటుంబాలకు రూ 10 లక్షల పరిహారాన్ని బుధవారం ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, అడిషనల్ కలెక్టర్ వేణు గోపాల్ చేతులమీదుగా అందజేశారు.ఈ కార్యక్రమం లో అధికారులు తహశీల్దార్ నాగాభవాని, ఎంపిడిఓ రవీందర్ రావు, ఎంపిఓ గణేష్ గాంధీ, సిఐ తాటిపాముల సురేష్, కార్యదర్శి, కాంగ్రేస్ పార్టీ నాయకులు కోరం సురేందర్, రెడ్యానాయక్, మధురెడ్డి, భద్రు నాయక్, బోడ మంగీలాల్ నాయక్, ఈది గణేష్, సంజయ్, శివ, ప్రసాద్, పోషాలు, మాడే మధు, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం వద్దగోదావరి మొదటి ప్రమాద హెచ్చరిక జారీ

### లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)–** గోదావరి వరదలకు గురికానున్న లోతట్టు ప్రాంతాల ప్రజలు ఆ ప్రాంతం గా ఉండాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు.భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం గంట గంటకు పెరుగుతుంది.ఈ నేపథ్యంలో బుధవారం మధ్యాహ్నం 12.58 లకు 43 అడుగులు చేరుకోవడంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. సాయంత్రం నాలుగు గంటల వరకు గోదావరి వద్ద నీటిమట్టం 44.3 అడుగులకు గోదావరి నీటిమట్టం పెరగడంతో అధికారులను అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భద్రాచలం వద్ద గోదావరి ఉధృతి అంచనాలను గమనిస్తూ ముంపు ప్రాంత వాసులను తక్షణం పునరావాస కేంద్రాలకు తరలించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు.

## బీఈడీ కళాశాలలో ప్రవేశాలకు ఎంపికైన విద్యార్థుల జాబితా విడుదల

### వెల్లడించిన ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్..



**భద్రాచలం,సూర్య(మేజర్న్యూస్) –** ప్రభుత్వ గిరిజన బీఈడీ కళాశాలలో 2024-26 విద్యా సంవత్సరమునకు గాను ప్రవేశాలకు ఎంపికైన అభ్యర్థుల జాబితాను విడుదల చేయడం జరిగిందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. బుధవారం తన చాంబర్లో గిరిజన సంక్షేమ శాఖ, భద్రాచలం అత్యంత ప్రతిష్టాత్మక%శీ%గా నిర్వహిస్తున్న గిరిజన బీఈడీ కళాశాలలో(26) బ్యాచ్ కి ఎంపికైన అభ్యర్థుల జాబితాను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులను పూర్తి పారదర్శకంగా డిగ్రీ మార్కుల మెరిట్ ద్వారా ఎంపిక చేయడం జరిగిందని ఆయన అన్నారు. కళాశాల స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి అయినదని, ప్రస్తుతం 26 వ బ్యాచ్ కొరకు అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందని, ఈ కళాశాలలో మొత్తం 100 సీట్లు కొరకు అభ్యర్థులను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు సెప్టెంబర్ 13 వ తారీఖున ఉదయం 10 గంటలకు కళాశాలలో కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అభ్యర్థులు వారి దరఖాస్తులో పొందుపరిచిన అన్ని ఒరిజినల్ ధృవ పత్రాలు కౌన్సిలింగ్ సమయంలో సమర్పించాలని అన్నారు. ఎంపిక అయిన అభ్యర్థులు అందరికి కాల్ లెటర్స్ పంపించడం జరుగుతుందని తెలిపారు. ప్రోవిజినల్లీ మెరిట్ జాబితాలో ఎవరైనా అభ్యర్థులు జాయిన్ కానీ ఎడల ఆ సీట్లను సెప్టెంబర్ 17 న మెరిట్ లో ఉన్న అభ్యర్థులకు వెయిటింగ్ లిస్టు ద్వారా భర్తీ చేయడం జరుగుతుందని అన్నారు. దేశంలోనే షెడ్యూల్ ప్రాంత గిరిజన పట్టభద్రులు కొరకు ఏర్పాటు చేసిన ఏకైక గిరిజన బీ.ఎడ్, కళాశాల అని, అభ్యర్థులకు ఎటువంటి ప్రవేశ పరీక్ష ఉండదని , డిగ్రీ ఆధారంగానే ప్రవేశం కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ విద్యాసంవత్సరం నుండి పూర్తిగా తెలంగాణా రాష్ట ఏజెన్సీ గిరిజన విద్యార్థులకు మాత్రమే ప్రవేశానికి ఎంపిక చేసినట్లు తెలిపారు.తెలంగాణా రాష్ట్రంలో గల భద్రాచలం, ఏటూరు నాగారం, మన్ననూరు, ఉట్నూరు ఐటిడిఏ పరిధిలో గల డిగ్రీ పూర్తి చేసిన ఏజెన్సీ గిరిజన అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ప్రభుత్వ గిరిజన బీఈ డీ కళాశాల 1999 %-% 2000 విద్యాసంవత్సరంలో స్థాపించబడిన నాటి నుండి ఇప్పటి వరకు 25 బ్యాచ్ లు పూర్తి చేసుకోవడం జరిగిందని , ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలోని అన్నీ మారుమూల ఏజెన్సీ ప్రాంత గిరిజన విద్యార్థులు ఉత్తమ శిక్షణ పూర్తి చేసుకొని 95 శాతం పైగా విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలలో స్థిరపడి గిరిజన సమాజానికి విద్యా సేవ చేస్తున్నారని అభిప్రాయపడ్డారు. తెలంగాణా రాష్ట్రంలోనే అత్యుత్తమ ఉపాధ్యాయ శిక్షణా కళాశాలగా ప్రభుత్వ గిరిజన బీఈ డీ కళాశాలకు మంచి గుర్తింపు ఉందని, ఫలితాలలో నూటికి నూరుశాతం సాధించబడుతున్న కళాశాలగా యూనివర్సిటీ స్థాయిలో గుర్తింపు ఉందని తెలిపారు. ఉన్నతాధికారుల సహాయ సహకారాలతో ఇక ముందు కూడా ఏజెన్సీ గిరిజన విద్యార్థుల కోసం అత్యుత్తమ శిక్షణ అందించుటకు కృషి చేస్తామని అన్నారు. మరింత సమాచారం కోసం కళాశాల ప్రిన్సిపాల్ .యం.వీరనాయాక్ (8978477345) సంప్రదించవచ్చునని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీరు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన సీడీపీఓ అరుణ



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు మండలంలోని సీఎస్పి బస్తీ, రాజీవ్ నగర్, పోలంపల్లి 2 అంగన్వాడీ కేంద్రంలోని లబ్ధిదారులు గుడ్లు మురిగి పోయాయని నిరసన తెలిపిన నేపథ్యంలో బుధవారం ఇల్లందు అంగన్వాడీ సీడీపీవో అరుణ, సూపర్ వైజర్ జయ,సిబ్బంది అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు.అనంతరం తల్లులు,బాలింతల సమావేశం లో సీడీపీఓ అరుణ పాల్గొని మాట్లాడుతూ పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు, శిశువు లు ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. పోషణ్ మాసం ఆరంభం అయిందని,ప్రతీ అంగన్వాడీ కేంద్రంలో పోషణ వారోత్సవాలు జరపాలని వారికి ఇచ్చే గుడ్లు, పాలు, బాలామృతం ను పరిశీలించి సరఫరా చేసే విధంగా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచరు ఈసం వెంకటమ్మ,ఆయమ్మ తిరుమల, తల్లులు, బాలింతలు, గర్భిణీలు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా వినాయకుడి మండపాలు ఏర్పాటు చేయొద్దు





### డీజే సౌండ్‌కి బాణాసంచ కాల్చడానికి అనుమతులు లేవు

### భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలు జరుపుకోవాలి

### గ్రామాల్లో మత ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

### కొత్తగూడెం డి.ఎస్.పి. ఎస్.కె అబ్దుల్ రెహమాన్

**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)–** పోలీస్ శాఖ అనుమతులు లేకుండా గణేష్ మండపాలను ఏర్పాటు చేయరాదని కొత్తగూడెం డి.ఎస్.పి. ఎస్.కె అబ్దుల్ రహమాన్ తెలిపారు. బుధవారం చంద్రుగొండ పోలీస్ స్టేషన్ లో వినాయక మండపాల నిర్వాహకులు, డిజె సౌండ్ సిస్టం నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి పర్వదినాన్ని ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలన్నారు. మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు ముందుగా విద్యుత్, పోలీస్, స్థల యజమానులతో పర్మిషన్ తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. పర్మిషన్ కోసం ఎలాంటి ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదని, పోలీస్‌శాఖ ప్రత్యేకంగా ఒక యాప్ ను అందుబాటులో తీసుకొచ్చిందన్నారు. ఆ యాప్ లో కమిటీ సభ్యుల వివరాలు విగ్రహాన్ని ఎక్కడ ఏర్పాటు చేస్తున్నారు, విగ్రహం ఎన్ని అడుగుల్లో ఏర్పాటు చేస్తున్నారు, ఎన్ని రోజులు పూజలు నిర్వహిస్తారు, ఎక్కడ నిమజ్జనం చేస్తారు, అనే విషయాలను క్లుప్తంగా నమోదు చేయడం ద్వారా మీకు పర్మిషన్ వెంటనే లభిస్తుందన్నారు. అలాగే మండపాల దగ్గర ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా కమిటీ సభ్యులే బాధ్యత వహించాలన్నారు. ముఖ్యంగా మండపాలను రోడ్లపై కాకుండా ఖాళీ స్థలాలను చూసి ఆ స్థల యజమానితో ఒప్పందం పత్రం తీసుకొని మండపాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. కమిటీ సభ్యులు కాకుండా ఇతర వ్యక్తులు ఎవరైనా మండపాల వద్ద ఆందోళన చేయాలని చూస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలన్నారు.మండపం వద్ద అవసరమైతే రెండు సీసీ కెమెరాలు సైతం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అలాగే మండలంలో ఏర్పాటు చేసే విగ్రహాలు ఈనెల 16, 17వ తేదీ లోపు నిమజ్జనం పూర్తి చేసుకునేలా ప్రణాళికలు చేసుకోవాలన్నారు. ముఖ్యంగా సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మి గ్రామాల్లో మత ఘర్షణలకు పాల్పడితే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే వినాయక నిమజ్జనం సమయంలో వాహన డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని, మద్యం సేవించి వాహనం నడపరాదన్నారు. మండపాల వద్ద నిమజ్జన సమయంలో డీజే కు అనుమతులు లేవన్నారు. డీజే వల్ల గతంలో చాలా మంది గుండెపోటుకు గురై మృతి చెందారని, దీనిని దృష్టిలో పెట్టుకొని డీజే ను పూర్తిస్థాయిలో నిషేధించడం జరిగిందన్నారు. అలాగే మండపాల వద్ద నిమజ్జనం సమయంలో బాణాసంచ కాల్చుడానికి కూడా పూర్తిగా నిషేధించడం జరిగిందన్నారు. దీనిని ఎవరు ఉల్లంఘించిన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో జూలూరుపాడు సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ ఏం ఇంద్రసేనారెడ్డి, సబ్ ఇన్స్ స్పెక్టర్ గంజి స్వప్న, పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం 05 సెప్టెంబర్ 2024

# నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పదు

## - ఎమ్మెల్యే మట్టా

**- ఆర్అండ్ బి, ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్ష సమావేశం**

**-రోడ్లు, మంచినీటి సరఫరా పై ఆరా...**



**సత్తుపల్లి /పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

సత్తుపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భారీ వర్షాలు వరదలపై ఎమ్మెల్యే రాగమయి దయానంద్, కాంగ్రెస్ నేత డాక్టర్ మట్టా దయానంద్ లు ఆర్ అండ్ బి , ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గత 5 రోజులుగా కురుస్తున్న వర్షాలతో దెబ్బతిన్న రోడ్ల పరిస్థితులను అధికారులను అడిగి తెలుసుకున్నారు.దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులు త్వరత గతినపూర్తి చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. అలాగే మిషన్ భగీరథ అధికారులను వాటర్ సప్లయ్, వాటర్ పైప్ లైన్ ల పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఎక్కడా కూడా పైప్ లైన్ లు లీకేజీ వలన మంచి నీరు కలుషితం అయి విష జ్వరాలు వచ్చే అవకాశం ఉంటుందని మంచి నీరు అందించే విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించవద్దని అధికారులకు చూసించారు. ఎక్కడైనా పైప్ లైన్లు దెబ్బతిని ఉంటే త్వరితగతిన మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు.అధికారులు నిర్లక్ష్యం వహించవద్దని పని చేయడం లేదని ప్రజల నుండి ఫిర్యాదులు వస్తే అధికారులపైన చర్యలు తీసుకోవాల్సిన వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి అధికారులు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శతాబ్ది వృద్ధురాలుకు పరికపల్లి బాసట...



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

శతాబ్ది వృద్ధురాలుకు పాపగంటి.లక్ష్మీకి పెద్దమునగాల గ్రామ మాజి సర్పంచ్ పరికపల్లి. శ్రీనివాసరావు బాసటగా నిలిచారు.గత రెండురోజులుగా కురుస్తున్న తుఫ్ఫాన్ వర్షం వల్ల బుధవారం మండలంలోని చిన్నమునగాల గ్రామానికి చెందిన వృద్ధురాలు పాపగంటి.లక్ష్మీ నివాసం ఉంటున్న పూరిగుడిసె పూర్తిగాకూలిపోయుంది.విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పరికపల్లి.శ్రీను గ్రామానికి వెళ్లి కూలిపోయిన ఇల్లును పరిశీలించి వృద్ధురాలును హక్కును చేర్చుకొని ఓదార్చి కొంత ఆర్థిక సహాయం చేసారు.ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు.వైరా ఎం ఎల్ ఏ రాందాస్ దృష్టికి తీసుకపోయు ఇంధరమ్మ ఇల్లు వచ్చే విధంగా కృషి చేస్తానని హామీచ్చారు.ఈ సందర్భంగా పరికపల్లి మాట్లాడుతూ.. గత30ఎడ్లుల్లో ఇంతటివానను తను ఎప్పుడు చూడలేదని,తుఫాన్ కారణంగా రాష్ట్రములో సుమారు నాలుగు ఐదు జిల్లాలపై ప్రభావం పడి పంట నష్టం,ఆస్తినష్టం వాటిల్లింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,జిల్లా మంత్రులు బట్టి,పొంగులేటి,తుమ్మల స్వయంగా పరిశీలించి ప్రజలను ఆదుకునేవిధంగా రెండ్రోజులు ప్రజల మధ్య ఉండి తగు చర్యలు చేపడితే విపత్తు సమయంలో ప్రభుత్వానికి అవసరమైన సలహాలు సూచనలు ఇవ్వకుండా ప్రతిపక్ష బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బురద రాజకీయాలు చేస్తూ వరద బాధితులలో మనోధైర్యం కోల్పోయే విధంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.విదేశాలలో ఉన్న కేటీఆర్ వాస్తవ పరిస్థితులను తెలుసుకోవాలని ఇకనైన బురద రాజకీయాలు మానుకోవాలని హితవుపలికారు.ఈ కార్యక్రమంలో పాపగంటి. అశోక్,మురళి, ముత్తిలింగం, శ్రీకాంత్,కాంపెల్లి. చుక్కయ్య,అర్జున్,ఎబెలూ పాల్గొన్నారు.

# గణేష్ విగ్రహ ఏర్పాటు కోసం పోలీస్ అనుమతి తప్పకుండా తీసుకోవాలి

## -గణేష్ నవరాత్రుల ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

## -కామేపల్లి సబ్ ఇన్స్పెక్టర్ సాయికుమార్

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



గణేష్ విగ్రహ ఏర్పాటుకు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని కామేపల్లి ఎస్ఐ సాయికుమార్ అన్నారు గణేష్ మండపాల కోసం ముందుగా వారు ఏర్పాటు చేస్తున్న గణేష్ ప్రతిమ ఎత్తు ఏర్పాటు చేస్తున్న ప్రదేశం నిమజ్జనం తేదీ ప్రదేశం మొదలగు సమాచారం తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్సైట్ ద్వారా మండపాల నిర్వాహకులు పూర్తి వివరాలు నమోదు చేసుకొని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న అనంతరం స్టేషన్ పోలీస్ అధికారులు ఆన్లైన్ ద్వారా అనుమతులు జారీ చేస్తారని తెలిపారు. అదేవిధంగా గణేష్ నవరాత్రులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరూ మైకు పర్మిషన్ విధ్యుత్ శాఖ నుండి పర్మిషన్ తీసుకోవాలని సూచించారు. గణేష్ మండలంలో ప్రశాంతంగా గణేష్ నవరాత్రులు జరగాలని ఎటువంటి గొడవలు జరగకుండా యువత కమిటీ సభ్యులు జాగ్రత్తలు తీసుకొని విజ్ఞప్తి చేశారు.గణేష్ విగ్రహాల ఏర్పాటుకు ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. నిర్వాహకుల పేర్లు మరియు సంప్రదింపు నంబర్లు పొందుపర్చాలి.. విగ్రహం ఏర్పాటు స్థలం ప్రైవేట్ వ్యక్తికి చెందినదైతే, సంబంధిత వ్యక్తుల నుండి ఎటువంటి అభ్యంతర లేదని ధృవీకరణ పత్రం పొందాలి. నిర్వా హకులు "విగ్రహాలను రహదారిలో కాని వివాదాస్పద స్థలాల్లో ప్రతిష్ఠించవద్దు. ప్రధాన రహదారులపై మరియు ట్రాఫిక్ రద్దీగా వుండే రహదారులపై విగ్రహాలను ఏర్పాటు చేయరాదు.పోలీసులకు సమర్పించేటప్పుడు విద్యుత్ శాఖ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి మరియు దానిని వారి దరఖాస్తులకు జతచేయాలి. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ నివారించేందుకు.నాణ్యమైన విద్యుత్ తీగలు మరియు పరికరాలు గణేష్ పందల వద్దఉపయోగించాలి .మండపాల వద్ద డి జె లకు అనుమతి ఇవ్వబడదు,రెండు మైక్ తో కూడిన స్పీకర్లు(ధ్వని పరిమాణం తప్పనిసరిగా నాన్ డిస్టబెన్స్ లెవెల్లో ఉండాలి) మాత్రమే అనుమతించ బడతాయి.అదేవిధంగా ఉదయం 6.00 నుండి రాత్రి 10.00 వరకు సమయాలను అనుసరించి మైక్ సౌండ్ సిస్టమ్ వినియోగించాలి.. గణేష్ మండపాల వద్ద అసభ్యకరమైన నృత్యాలు, కార్యక్రమాలు చేపట్టకూడదు..ప్రతి గణేష్ మండపంలో ఇద్దరు సభ్యులు 24 గంటలు ఉండేలా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేసుకోవాలిప్రతి గణేష్ మండపం వద్దనోటీసు బోర్డును,పాయింట్ బుక్ ఏర్పాటు చేసి తప్పనిసరిగా నిర్వాహకుల సంప్రదింపు నంబర్లు మరియు వివరాలను పొందుపర్చాలి. అగ్ని ప్రమాదాలను నివారించడానికి ప్రతి మండపం దగ్గర తప్పనిసరిగా ఫైర్ ప్రూఫ్గా ఉండేలా చూసుకోండి. తగినంత నీరు ఇసుక అందుబాటులో వుండాలి.సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను నమ్మవద్దు. అలాంటి ప్రచారాలు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి.సోషల్ మీడియాలో అసభ్యకరమైన మరియు మతపరమైన సందేశాల రూపంలో పుకార్లు వ్యాప్తి చేసే వ్యక్తులపై పోలీసులు చట్ట పరమైన చర్యలు తీసుకుంటారు. కావున కమిటీ సభ్యులు పై జాగ్రత్తలు జరుపుకోవాలనిఆయన సూచించారు.

# నవరాత్రులకు నిబంధనలు తప్పని సరి

**- యస్ ఐ షేక్ షాకీర్**



కల్లూరు సూర్య మేజర్ న్యూస్ సెప్టెంబర్ 4 : వినాయక చవితిని పురస్కరించుకొని జరుపుకునే నవరాత్రి ఉత్సవాలకు ప్రజలకు ఆటంకం కలిగించకుండా ప్రభుత్వం నిర్దేశించిన నియమ, నిబంధనలను తప్పని సరి అని ,లేనిచో చట్టపరమైన చర్యలు ఉంటాయని స్థానిక యస్ ఐ షేక్ షాకీర్ అన్నారు. బుధవారం పోలీస్ స్టేషన్ లోని ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వినాయక చవితి పండగ నిర్వహించుకునే భక్తులు ఖచ్చితంగా కమిటీ ఏర్పాటుతోనే ఉత్సవాలను నిర్వహించాలని అన్నారు. వ్యక్తిగతంగా నిర్వహించినప్పటికీ కనీసం ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీ ఉండాలని అన్నారు. గణేశుని విగ్రహం ఏర్పాటుకు పోలీస్ వారి లాగిన్ తో ఎటువంటి రుసుము చెల్లించకుండానే దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. కానీ ప్రజలకు అంతరాయం కలిగించే విధంగా రోడ్ల పై, వివాద స్థలాల్లో ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవని అన్నారు. ఒకవేళ ప్రైవేట్ వ్యక్తి స్థలాల్లో ఏర్పాటు చేసుకుంటే ఆ స్థలం యజమాని అనుమతి, ప్రభుత్వ స్థలాలయితే మండల తహశీల్దార్ పర్మిషన్ తీసుకోవాలన్నారు. నవరాత్రి ఉత్సవాలకు కేవలం మైక్ అనుమతి మాత్రమే ఉన్నదని, డీజే అనుమతులు కావాలంటే ఏసిపి అనుమతి తప్పనిసరి అన్నారు. ఎన్ని రోజులు మైక్ అనుమతి కావాలో ముందే తెలియజేయాలని అన్నారు. మీ సేవలో ఆన్ లైన్ లో డిడి చెల్లించి సంబంధిత విద్యుత్ శాఖ అధికారుల అనుమతి తీసుకొని విద్యుత్ ఏర్పాటు చేసుకోవాలని విద్యుత్ ఏర్పాట్లు అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకోవాలని అన్నారు. నిమజ్జనం పూర్తయ్యేంత వరకు మండపంలో ప్రతిరోజు ఇద్దరు కమిటీ సభ్యులు రాత్రి వేళలో విగ్రహం వద్దనే ఉండాలని తెలిపారు. రోజుకు ఐదు సార్లు పోలీస్ సిబ్బంది ప్రతి విగ్రహం వద్దకు వచ్చి గస్తీ తిరుగుతూ ప్రతి విషయాన్ని నోట్ చేసుకోవడం జరుగుతుందని అన్నారు. భద్రతా దృష్ట్యా పూజా కార్యక్రమాలు ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 8 గంటల వరకు ముగించాలని అన్నారు. ఈ క్రమంలో ఎవరైనా నియమ నిబంధనలను ఉల్లంఘించి ప్రవర్తిస్తే అటువంటి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ పోలీస్ సిబ్బందికి సహకరించి ప్రశాంత వాతావరణంలో పండుగ వేడుకలను కుటుంబ సమేతంగా నిర్వహించుకోవాలని కోరుతున్నట్లు తెలిపారు.

# కొల్లి నాగభూషణంకు నివాళులు అర్పించిన సీపీఐ పార్టీ నేతలు

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

మండలంలోని పెద్దగోపతి గ్రామానికి చెందిన సిపిఐ పార్టీ మండల నాయకులు,ఏఐటియూసి అనుబంధ సంఘం భవన నిర్మాణం కార్మిక సంఘం జిల్లా ఆర్గనైజర్ కార్యదర్శి కొల్లి.నాగభూషణం బుధవారం గుండెపోటుతో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న రాష్ట్ర,జిల్లా నాయకులు భాగం.హేమంతు రావు,కార్యదర్శి పోటు.ప్రసాద్ కార్యవర్గ సభ్యులు నాగభూషణం భౌతికాయ%శీ% పై ఎర్ర జెండా కప్పి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఆకలమరణం పార్టీకి తీరని లోటని ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని,పార్టీ ఎప్పుడు అండదండలుగా ఉంటుందని అన్నారు.నివాళులర్పించిన వారిలో రైతు సంఘం జిల్లాధ్యక్షులు దొండపాటి.రమేష్,పార్టీ మండల కార్యదర్శి వేములకొండ. రమేష్, తమ్మిశెట్టి. వెంకటేశ్వర్లు,



పివిరావు, సుదర్శన్,తండు.సోమయ్య, రమేష్,భారత్, గొడ్డుగోర్ల. శ్రీను, పిట్టల.రాంబాబు పాల్గొన్నారు.

# వందేళ్లలో ఇంత పెద్ద ఎత్తున వరదలు రాలేదు

## -కేంద్రం ఏపీ కి అందిస్తున్న సహకారమే... తెలంగాణ కు ఇవ్వాలి

## -వరదలను జాతీయ విపత్తుగా కేంద్ర ప్రభుత్వం స్వీకరించాలి

## -రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

గడిచిన వందేళ్లలో ఈ ప్రాంతంలో ఇంత పెద్ద ఎత్తున వరదలు రాలేదని రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.మండలం లోని కట్టుకాచారాం,సుర్దేపల్లి, రామచంద్రాపురం గ్రామా లలో వరదలతో దెబ్బతిన్న పంటలను పరిశీలించారు.బాధితులను కలిసి ధైర్యం చెప్పారు. నష్టం వివరాలును అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారీ వర్షాల కారణంగా తెలంగాణలోని పలు జిల్లాలు అతాలకుతలం అవుతున్నాయని అన్నారు. భారీ వరదల వలన రైతులకు తీవ్ర నష్టం జరిగిందని అన్నారు.అర్ధరాత్రి వచ్చిన వరదలతో వేలాది మంది నిరాశుయులయ్యారని అన్నారు.వరదల వల్ల పంటలు నష్టపోయిన రైతుల పరిస్థితి ఆగమ్య గోచరంగా మారిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి జిల్లాకు వచ్చి వరద వల్ల ఏర్పడిన పరిస్థితి చూశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని అన్నారు. వరదలను జాతీయ విపత్తుగా కేంద్ర ప్రభుత్వం స్వీకరించాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 5438 కోట్ల నష్టం జరిగిందని అంచనా వేశారని అన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం రెండు వేల కోట్లు ఇచ్చి ఆదుకోవాలని సీఎం కేంద్రం కు లేఖ రాశారని అన్నారు. వరదల విషయంలో ఏపీకి కేంద్రం ఏ విధంగా సహాయం చేస్తుందో తెలంగాణకు కూడా అదే విధంగా సహాయం చేయాలని కోరారు.వరదలతో నష్టపోయిన ప్రతి ఒక్కరికి అండగా ఉంటుందని అన్నారు. ఎక్కడైనా తడిసిన ధాన్యం ఉంటే కొనుగోలు చేయాలని ఆదేశాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు,కాంగ్రెస్ పార్టీ నాయకులు నెల్లూరి భద్రయ్య, శాఖమూరి రమేష్,బచ్చలకూరి నాగరాజు,జెర్రిపోతుల అంజని,బోయిన వేణు,గరిడేపల్లి రామారావు, బోయపాటి నారాయణ, రాంబాబు,పుల్లయ్య జెర్రీపోతుల సత్యనారాయణ కడియాల నరేష్,గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలతో పత్తి పంటకు తీరని నష్టం

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

ముసురు వానతో పత్తి పంటలకు తెగులుసోకి వాడిపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. తిరుమలయపాలెం మండలంలో రైతులు పెద్దమొత్తంలో పత్తి పంట సాగుచేశారు. గత వారం రోజులుగా కురిసిన వర్షాలకు పత్తిపంటలు దెబ్బతిన్నాయి.

**వాడిపోయి ఎర్రబారుతున్న మొక్కలు.. ఆందోళనలో రైతులు**

ముసురు వానతో పత్తి పంటలకు తెగులుసోకి వాడిపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. తిరుమలాయపాలెం మండలంలో రైతులు పెద్దమొత్తంలో పత్తి పంట సాగుచేశారు. గత వారం రోజులుగా కురిసిన వర్షాలకు పత్తిపంటలు దెబ్బతిన్నాయి. వాడు ముఖం పట్టి ఆకులు నేలవైపు వాలుతున్నాయి. రూ.లక్షల్లో పెట్టుబడులు పెట్టి కాయలు కాసే సమయంలో పంట ఇలా వాడిపోవడం ఆందోళన కలిగిస్తుందని రైతులు వాపోతున్నారు. పత్తి పంట లో వర్షానికి, నీరు ఎక్కువై నిద్రావస్థకు చేరుకుంటోంది. పలువురి పత్తి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. పత్తి పంట పూతరాలి ఎర్రబారుతోంది. దాంతో మొక్క కుళ్లిపోతోందని రైతులు వాపోతున్నారు. పత్తికాయలు కూడా రాలిపోతున్నాయి. పెసర పంటలూ దెబ్బతిన్నాయి . రైతులు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. తక్షణమే ప్రభుత్వం పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

**పచ్చని పొలాలు..... ఇసుక మేటలు**

అవన్నీ మొన్నటి వరకు బంగారు పంటలు పండే పొలాలు ఒక్కరోజు వచ్చిన వరద అస్వరూపాన్ని మార్చేసింది ఇప్పుడు ఆ పొలాల్లో రెండు మూడు అడుగుల మేర ఇసుక మేటలు వేయటంతో రైతులు కన్నీరు అవుతున్నారు. ఆకేరు వరద ప్రవాహిక ప్రాంతాలలో ఉన్న పొలాలన్నీ ప్రస్తుతం ఈ రూపులోనే కనిపిస్తున్నాయి ఈ మేటలను ను తొలగించాలంటే రైతులు భరించలేని వ్యయం. ప్రస్తుతంఖరీఫ్ సీజన్ ముగింపు దశకు వచ్చింది పైరు నాట్లు వేసి ఇప్పటికీ 50 రోజులు కావస్తుంది ఈ పరిస్థితుల్లో వరి పొలాల్లో చేరిన రాళ్లు ఇసుక మేటలను తొలగించేందుకు ఆస్కారం లేకుండా పోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు ఇసుకరాలను తొలగించే ప్రయత్నం చేస్తే పొలాలు దెబ్బతింటాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఒకపక్క వేసుకున్న పంట నష్టపోగా మరోపక్క పొలాల్లో చేరిన మాటలను తొలగించేందుకు తొలగించేందుకు ఆర్థికంగా ఖర్చు చేయాల్సిన పరిస్థితి నెలకొందని రైతులు వాపోతున్నారు అంతేకాకుండా భారీ వర్షాల మూలంగా పొలం గట్లు కోతకు గురైనాయి మళ్లీ గట్లను ఏర్పాటు చేసుకోవాల్సిన పరిస్థితి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రభుత్వం పరిహారం ఇవ్వడం కన్నా ఇసుక మెట్టను తొలగించే కార్యక్రమం చేపడితే మేలు అవుతుందని రైతులు అభిప్రాయపడుతున్నారు

# పోషక లోపాల వలన జరిగే అనర్థాలపై అవగాహన కల్పించాలి

## -ఐ సి డి ఎస్ సూపర్వైజర్. కె.పార్వతమ్మ





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్....**

పోషక లోపాల వలన జరిగే అనర్థాలపై గర్భిణీలు, బాలింతలకు అవగాహన కల్పించాలని చెరువు మాదారం సెక్టార్ సూపర్వైజర్ కె.పార్వతి పేర్కొన్నారు. పోషణ మాసోత్సవాలలో భాగంగా మండలం లోని చెరువుమాధారం లో అంగన్వాడీ కేంద్రంలో బుధవారం కార్యక్రమం ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...పిల్లల ఎదుగుదల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు ప్రవేశపెడుతున్నట్లు పేర్కొన్నారు.గర్భిణీలు, బాలింతలు ఆరోగ్య పరిరక్షణ కోసం అనేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

పోషక లోపం వలన కలిగే అనర్ధాలను గర్భిణీలు, బాలింతలకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం పల్లె వెలుగు వెద్యాదికారి ఆశాస్చిన్నపిల్లలకు, గర్భిణీలకు,బాలింతలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ బి కోటేశ్వరి,జానకి, ఉమా,శారద ఆశ కార్యకర్తలు మరియు తల్లిలు పాల్గొన్నారు.

# పునరావాస కేంద్రాలకు నిత్యవసర వస్తువుల పంపిణీ

## - అందజేసిన ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్.



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్....**

పునరావాస కేంద్రంలో ఉంటున్న వరద బాధితులకు నిత్యావసర సరుకులు... కూరగాయలు, బియ్యం సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా దయానంద్ పంపిణి చేశారు.గత 5 రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలలోని ఇళ్లలో వరదనీరు చేరటంతో వసతి కోల్పోయి పునరావాస కేంద్రాలలో తల దాచుకున్న ప్రజలను సందర్శించారు. ఏంసూరు మండలం కందుకూరు రైతు వేదికలో నివాసం ఉంటున్న కందుకూరు వాసులకు, వేంసూరు ఎస్ సి బాలుర హాస్టల్లో పునరావాస కేంద్రాలలో ఉంటున్న ఎర్రగుంట పాడు గ్రామానికి చెందిన యనాధుల కాలనీ వాసులకు, రాజు గూడెం గ్రామానికి చెందిన ఎస్టీ కాలనీ వాసులు 100 కుటుంబాలకు ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ అందజేశారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. పునరావాస కేంద్రాలలో నివాసముంటున్న వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.. ఈ కార్యక్రమంలో అధికారులు, వేంసూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# కూసుమంచి మండలంలో వరద బాధితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ..





**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్..**

మండలంలోని జక్కేపల్లి,తుమ్మల తండా, నాయకన్ గూడెం, పాలేరు,నానుతండా, నర్సింహులగూడెం గ్రామాల్లో వరద ముంపునకు గురైన పరిసర ప్రాంతాలను కాలినడకన తిరిగి కందాళ ఉపేందర్ రెడ్డి బాధిత కుటుంబాలను నిత్యవసర సరుకులు పంపిణీ చేసి పరామర్శించి,ఓదార్చి మనో ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు వేముల వీరయ్య, ఆసిఫ్ పాషా , మాజీ సర్పంచ్లు భానోత్ కిషన్ నాయక్, కాసాని సైదులు, పడిశాల గోపి, మాజీ ఎంపీటీసీ,బజ్జూరి రామ్ రెడ్డి,కందుల వెంకట్ నారాయణ, గ్రామ శాఖ అధ్యక్షులు శీలం శంకర్, మాజీ సొసైటీ చైర్మన్ నల్లబోలు చంద్రారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, కందుల వెంకటనారాయణ, రాయబారపు రమేష్,సోషల్ మీడియా అధ్యక్షులు వాడిత్య బాలకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షుడు సైదులు నాయక్ , యూత్ నాయకులు తంగిళ్ళ బుచ్చిబాబు,యాదగిరి భానోత్ జగపతి, ఎస్సీ సెల్ అధ్యక్షులు గోపే రాము, దాసరి వెంకన్న, దాసరి బాలకృష్ణ, బీసీ సెల్ నూకల మల్లయ్య,గ్రామ శాఖ బజారు, బొక్క నరసింహారెడ్డి, మహిళా అధ్యక్షురాలు అలివేలమ్మ, జూకూరి జానకి రాములు,, తేజ శ్రీను, జీవన్ నాయక్, బానోత్ సుదీర్ కుమార్,బక్కతట్ల ఉప్పయ్య, పళ్ళ నవీన్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ విగ్రహం ఏర్పాటు కోసం పోలీసులు అనుమతి తీసుకోవాలి- ఎస్సై.వెంకటేష్




**ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్:-**
మండల పరిధిలోని గణేష్ మండపాల కోసం ముందస్తు పోలీసులు అనుమతి తీసుకోవాలని ఎర్రుపాలెం ఎస్సై వెంకటేష్ బుధ వారం తెలిపారు. నిర్వాహకులు పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు చేసుకున్న అనంతరం పోలీసు అధికారులు ఆన్ లైన్ లో అనుమతులు జారీ చేస్తారని అన్నారు. నిమజ్జనం తేదీ ప్రదేశం వివిధ సమాచారం పోలీసువారికి తెలపాలని, ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనాలు జరుపుకోవాలని అన్నారు. మండపాలు వద్ద డీ.జే లకు అనుమతులు లేదని మైకు,సౌండ్ సిస్టం మాత్రమే ఏర్పాటు చేసుకొని విద్యుత్ శాఖ అధికారులు కు కరెంటు కోసం అనుమతి తీసుకోవాలని ఎస్సై.వెంకటేష్ తెలిపారు.

## వరద బీభత్సానికి కోళ్ల ఫారాలను ముంచెత్తిన వరద

**- రెండు కోళ్ల ఫారంలో**
**-10 వేల కోళ్లు మృతి - భారీగా నష్టం**
**- వీదినపడ్డ కోళ్ల ఫారం రైతులు**



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కోళ్ల షెడ్డులోకి వరద భారీగా రావడంతో రెండు కోళ్ల ఫారం లో కోళ్ల షెడ్ లో ఉన్న సుమారు పది వేల కోళ్లు నీట మునిగి చనిపోయిన వీటి విలువ సుమారు 16 లక్షల రూపాయల వరకు ఉంటుందని అంచ .కాకరవాయి గ్రామనికి చెందిన కొత్తపల్లి కృష్ణయ్య కొత్తపల్లి సురేష్ పక్క పక్కనే కాకరవాయి గ్రామ సమీపంలో గత ఐదు సంవత్సరాల క్రితం సోలిపురం రెవిన్యూ పరిధిలో సర్వేనెంబర్ 108లో ఆరు గుంటల స్థలం ఇద్దరూ 12 గుంటలు కొనుగోలు చేసి సుమారు 30 లక్షల రూపాయల వ్యయంతో భూమి కొనుగోలు చేసి షెడ్డు వేసి బాయిలర్ కోళ్ల పెంపకం తో కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కోళ్ల షెడ్డులోకి వరద భారీగా రావడంతో రెండు కోళ్ల ఫారం లో కోళ్ల షెడ్ లో ఉన్న సుమారు 10 వేల కోళ్లు నీట మునిగి మృత్యువాత పడ్డాయి వీటి విలువ సుమారు 16 లక్షల రూపాయల వరకు ఉంటుందని పౌల్ట్రీ యజమానులు పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ ఈ స్థాయి వరద చూడలేదని, ఎప్పుడు వరదలు వచ్చినా కొంత మేరకు నష్టం జరిగేదని కోళ్ల ఫారం యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరద ఒక్కసారిగా కోళ్ల ఫారంలోకి రావటంతో ఏం చేయలేని పరిస్థితి నెలకొందని వాపోయారు. మూడు పక్కల నీరు రావటంతో ఎటు వెళ్లలేని పరిస్థితి తలెత్తిందని యజమానులు చెప్పారు. వరద ఉధృతికి ఒక్క కోడి కూడా బతకలేదని, భారీ నష్టం జరిగిందని యజమానులు చెబుతున్నారు. ఫారంలో నిలిచిపోయిన నీటిని బయటకు తరలిస్తున్నామని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వం నుండి ఆదుకోవాలని కొత్తపల్లి కృష్ణయ్య కొత్తపల్లి సురేష్ లు వేడుకుంటున్నారు.

# వర్షాలతో పత్తి పంటకు తీరని నష్టం

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
ముసురు వానతో పత్తి పంటలకు తెగులుసోకి వాడిపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. తిరుమలయపాలెం మండలంలో రైతులు పెద్దమొత్తంలో పత్తి పంట సాగుచేశారు. గత వారం రోజులుగా కురిసిన వర్షాలకు పత్తిపంటలు దెబ్బతిన్నాయి.



**వాడిపోయి ఎర్రబారుతున్న మొక్కలు.. ఆందోళనలో రైతులు**

ముసురు వానతో పత్తి పంటలకు తెగులుసోకి వాడిపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. తిరుమలాయపాలెం మండలంలో రైతులు పెద్దమొత్తంలో పత్తి పంట సాగుచేశారు. గత వారం రోజులుగా కురిసిన వర్షాలకు పత్తిపంటలు దెబ్బతిన్నాయి. వాడుముఖం పట్టి ఆకులు నేలవైపు వాలుతున్నాయి. రూ.లక్షల్లో పెట్టుబడులు పెట్టి కాయలు కాసే సమయంలో పంట ఇలా వాడిపోవడం ఆందోళన కలిగిస్తుందని రైతులు వాపోతున్నారు. పత్తి పంట లో వర్షానికి, నీరు ఎక్కువై నిద్రావస్థకు చేరుకుంటోంది. పలువురి పత్తి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. పత్తి పంట పూతరాలి ఎర్ర బారుతోంది. దాంతో మొక్క కుళ్లిపోతోందని రైతులు వాపోతున్నారు. పత్తికాయలు కూడా రాలిపోతున్నాయి. పెసర పంటలూ దెబ్బతిన్నాయి. రైతులు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. తక్షణమే ప్రభుత్వం పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు

**పచ్చని పొలాలు..... ఇసుక మేటలు**

అవన్నీ మొన్నటి వరకు బంగారు పంటలు పండే పొలాలు ఒక్కరోజు వచ్చిన వరద అస్వరూపాన్ని మార్చేసింది ఇప్పుడు ఆ పొలాల్లో రెండు మూడు అడుగుల మేర ఇసుక మేటలు వేయటంతో రైతులు కన్నీరు అవుతున్నారు. ఆకేరు వరద ప్రవాహిక ప్రాంతాలలో ఉన్న పొలాలన్నీ ప్రస్తుతం ఈ రూపులోనే కనిపిసు న్నాయి ఈ మేటలను ను తొలగించాలంటే రైతులు భరించలేని వ్యయం. ప్రస్తుతంఖరీఫ్ సీజన్ ముగింపు దశకు వచ్చింది పైరు నాట్లు వేసి ఇప్పటికీ 50 రోజులు కావస్తుంది ఈ పరిస్థితుల్లో వరి పొలాల్లో చేరిన రాళ్లు ఇసుక మేటలను తొలగించేందుకు ఆస్కారం లేకుండా పోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు ఇసుకరాలను తొలగించే ప్రయత్నం చేస్తే పొలాలు దెబ్బతింటాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఒకపక్క వేసుకున్న పంట నష్టపోగా మరోపక్క పొలాల్లో చేరిన మాటలను తొలగించేందుకు తొలగించేందుకు ఆర్థికంగా ఖర్చు చేయాల్సిన పరిస్థితి నెలకొందని రైతులు వాపోతున్నారు అంతేకాకుండా భారీ వర్షాల మూలంగా పొలం గట్లు కోతకు గురైనాయి మళ్లీ గట్లను ఏర్పాటు చేసుకోవాల్సిన పరిస్థితి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రభుత్వం పరిహారం ఇవ్వడం కన్నా ఇసుక మెట్టను తొలగించే కార్యక్రమం చేపడితే మేలు అవుతుందని రైతులు అభిప్రాయపడుతున్నారు.

# బుగ్గ వాగుకి రక్షణ గోడ నిర్మించి వరదల భారీ నుండి రక్షించాలి..సిపిఎం డిమాండ్

**-ప్రభుత్వాలు వాగ్దానాలకే పరిమితం తప్ప.. శాశ్వత పరిష్కారం చూపాలి..సిపిఎం నేత కొండబోయిన నాగేశ్వరరావు..**





**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్4) మండలంలోని పేరేపల్లి గ్రామంలోని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చేతుల మీదుగా పేదలకు నిర్మించి ఇచ్చిన20 డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ప్రతి సంవత్సరం వర్షాకాలంలో బుగ్గ వాగు వరద ముప్పుకి గురవుతున్నది.అప్పటి వైరా శాసనసభ్యులు మదన్ లాల్ ఎమ్మెల్యే రాములు నాయక్ ప్రతి వర్షాకాలం వరద ముప్పు గురైనప్పుడల్లా వచ్చి రక్షణ గోడ నిర్మిస్తామని వాగ్దానం చేయడం తప్ప గోడ నిర్మాణం జరగలేదు.బుధవారం రోజు కురిసిన భారీ వర్షానికి ఒక్కసారిగా బుగ్గవాగు నాగరాజ్ కట్టు మీదిగా వచ్చిన వరదకి డబల్ బెడ్ రూ లోకి వరద రావడంతో అప్రమత్తమైన అధికారులు గ్రామస్తులు సహకారంతో కాలనీవాసులు బయటికి వచ్చారు.ఇళ్లల్లోకి నీరు ప్రవేశించి వస్తువులు తడిసి నష్టవాటిల్లింది గ్రామపంచాయతీ ట్రాక్టర్ల ద్వారా పునరావస్ కేంద్రానికి తరలించారు. విషయం తెలిసిన స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రామదాస్ నాయక్ ముప్పు ప్రాంతానికి సందర్శనకి వచ్చి బాధ్యతలుతో మాట్లాడి వరదలు తగ్గిన వెంటనే అధికారులను పురమాయించి సమస్యకు శాసిత పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు.గత ఎమ్మెల్యేలు కూడా హామీ ఇవ్వడం తప్ప మా సమస్యను పరిష్కరించలేదని ప్రతి సంవత్సరం వర్షాకాలం మేము ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులకు కొండ బోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ..గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న తుమ్మల నాగేశ్వరరావు ఇళ్లను ప్రారంభించి మదన్ లాల్,రాముల నాయక్, వరదలు వచ్చినప్పుడల్లా రక్షణ కల్పిస్తామని వాగ్దానాలు చేసి బాధితులను పునరావాసాలకు తరలిస్తూ వరదలు తగ్గిన వెంటనే తిరిగి ఇళ్లల్లోకి పంపించడం తప్ప సమస్య పరిష్కరించలేదని ఆయన వివరించారు. డబల్ బెడ్ రూమ్ లోకి వరద రాకుండా శాసిత పరిష్కారం కరకట్ట రక్షణ గోడ నిర్మించాలని డబల్ బెడ్ రూమ్ పక్కనే ఉన్న బుగ్గ వాగు వచ్చినప్పుడల్లా డబల్ బెడ్ రూమ్ వాసులకు బాధలు తప్పడం లేదని వాగ్దానానికే పరిమితం కాకుండా ఇప్పటికైనా రక్షణ గోడ నిర్మించుటకు నిధులు వెంటనే కేటాయించాలని పేరేపల్లి మాదారం మధ్యలో ఉన్న బుగ్గ వాగు లోలేవల్ పై చిన్న వర్షం వచ్చిన రాకపోకలు బంద్.హైలేవల్ బ్రిడ్జి కట్టాలని పెరేపెల్లి, మాదారం ప్రజలు కోరుకుంటున్నారు.అయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పోలీస్ శాఖ రెవిన్యూ అధికారులు నిరంతరం పర్యవేక్షణ సెక్యూరిటీగా ఉండాల్సి వస్తుందని బుగ్గ వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ఆయన ఎమ్మెల్యేని కోరారు.ముంపుకి గురైన కాలనీ వాసులను రక్షణ కొరకు పునరావాస కేంద్రాలకి తరలించే కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కే నరేంద్ర వైస్ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు ఎండోమెంట్ మాజీ చైర్మన్ మల్లెల నాగేశ్వరరావు వీరభద్రం రమేష్ మండల తహసిల్దార్ సంపత్ ఆర్ఐ నరసింహారావు ఎస్సై రాజారాం గ్రామపంచాయతీ కార్మికులు కార్యదర్శులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాల నేపథ్యంలో అన్ని శాఖల అనుమతి తప్పనిసరి

## భద్రాచలం ఏఎస్పీ అంకిత్ కుమార్ సంఖ్వార్..



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)-** ఈ నెల 7వ తేదీన జరగబోయే గణేష్ ఉత్సవాల నేపథ్యంలో మండపాల ఏర్పాటుకు అన్ని శాఖల అనుమతి తప్పనిసరిగా ఉండాలని భద్రాచలం ఏఎస్పీ అంకిత్ కుమార్ సంఖ్వార్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

బుధవారం భద్రాచలం పట్టణంలో గణేష్ ఉత్సవ కమిటీ లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఏ ఎస్ పి మాట్లాడుతూ గణేష్ ఉత్సవాల్లో భాగంగా మండపాల వద్ద అగ్ని ప్రమాదాలు జరగకుండా వాటర్ డ్రమ్ములల్లో నీరు, ఇసుక, ఫైర్ ఎక్సటింగిషర్ మండపాల వద్ద ఏర్పాటు చేసుకోవాలని, మండపాలు ఏర్పాటు చేసే ప్రదేశంలో ఇంటి యజమాని అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని, రోడ్లపై మండపాలు పెట్టేవారు గ్రామపంచాయతీ వారి అనుమతి లేకుండా మండపాలు ఏర్పాటు చేయకూడదని, ఉత్సవ కమిటీ మండపాల వద్ద, ఊరేగింపులో ఎటువంటి ఘర్షణలకు పాల్పడకుండా జాగ్రత్తలు పాటించాలని, పూజా కార్యక్రమాల సమయంలో మహిళల పట్ల మర్యాదగా మర్యాదగా ప్రవర్తించాలని మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవచించినటువంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. గణపతి ఉత్సవాలు జరుపుకుంటున్నామని ఆలోచనతో మండపాల్లో పూజా కార్యక్రమాలతో పాటు ఎటువంటి ప్రోగ్రామ్స్ అయినప్పటికీ రాత్రి 10 గంటల లోపు ముగించాలని, నిబంధనలకు పాటించని వారిపై చర్యలు తప్పవు అని భద్రాచలం ఎస్పి అంకిత కుమార్ హెచ్చరించారు. కనుక అన్ని శాఖల అనుమతులు తీసుకొని వాటిని జతపరిచి పట్టణ పోలీస్ స్టేషన్లో సమర్పించాలని. రాత్రి సమయంలో మండపాల వద్ద ఇద్దరు వాలంటీర్లు బాధ్యత కలిగిఉండాలని, మండపాల వద్ద ఊరేగింపు సమయంలో డి జె లు పెట్టరాదని, జారీ చేసిన నిబంధనలకు వ్యతిరేకంగా ఏది జరిగిన ఉత్సవ కమిటీ సభ్యులు బాధ్యత వహించాలాని ఆయన తెలిపారు.

# గణేష్ మండపాల ఏర్పాటుకు పర్మిషన్ తప్పనిసరి

## డీజె లకు అనుమతి లేదు : ఎస్ ఐ రాజ్ కుమార్



**పినపాక, సూర్య (మేజర్ న్యూస్)-** గణేష్ మండపాల ఏర్పాటుకు నిర్వాహకులు ఆన్ లైన్ లో పర్మిషన్ తీసుకోవాలని ఈ. బయ్యారం ఎస్ఐ రాజ్ కుమార్ సూచించారు. బుధవారం ఆయన ఈ బయ్యారం పోలీస్ స్టేషన్లో మాట్లాడుతూ గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, నిమజ్జనం తేదీ, ప్రదేశం మొదలైన సమాచారంతో తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్సైట్ పూర్తి వివరాలను నమోదు చేసుకొని రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. అదే విధంగా విద్యుత్ శాఖ అనుమతితో మండపాల నిర్వాహకుల ఫోన్ నెంబర్లతో ఫ్లెక్సీ ఏర్పాటు, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలన్నారు. మండపాల వద్ద డీజేలకు అనుమతి లేదన్నారు. రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలన్నారు. వినాయక చవితి సందర్భంగా గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేసుకొని ఉత్సవాలు చేసుకునేందుకు ప్రభుత్వం సింగిల్ విండో విధానం అమలులోకి తెచ్చిందన్నారు. అనుమతులు పొందిన తరువాత మాత్రమే విగ్రహాలు ఏర్పాటుచేయాలని తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి





## కాంగ్రెస్ ఫ్రెండ్లీ ప్రభుత్వం.. ఎమ్మెల్యే రాందాస్ నాయక్

## లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

**జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్) :** మండల కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. మండల తహశీల్దార్ స్వాతి బిందు పర్యవేక్షణలో 20 మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు 20 లక్షల 2320 రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అందజేశారు. అనంతరం 41 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మూడు రోజుల క్రితం భారీ వర్షాలకు వరదల్లో చిక్కుకుపోయి మరణించిన ఖమ్మం జిల్లా సింగరేణి మండలం గంగారం తండా కు చెందిన యువ శాస్త్రవేత్త అశ్విని ఆమె తండ్రి మోతిలాల్ మృతికి సంఘీభావంగా రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా భారీ వర్షాలు కురిసి వరదలు సంభవించి ప్రజలకు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయని పేర్కొన్నారు. భారీ వరదలతో నష్టపోయిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రాంత ప్రజలను ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వరద సహాయక చర్యలను యుద్ధప్రాతిపదికన మొదలుపెట్టిందని, వరదల్లో సర్వం కోల్పోయిన ప్రజల కొరకు తక్షణం ఆదుకునే ప్రయత్నం చేసిందన్నారు. జూలూరుపాడు మండల అధికార యంత్రాంగం విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని, విధుల పట్ల అలసత్వం వహించిన అధికారులు వారి పద్ధతి మార్చుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఫ్రెండ్లీ ప్రభుత్వమని ఒకటికి రెండుసార్లు చెప్పిన తర్వాతే చర్యలకు ఉపక్రమిస్తామని హెచ్చరించారు. భారీ వర్షాలకు వరదలతో కష్టకాలంలో ఉన్న ప్రజలకు అందుబాటులో ఉందని అధికారుల సమాచారం తమ వద్ద ఉందని, క్లిష్ట పరిస్థితుల్లో ప్రజలకు అందుబాటులో ఉండని అధికారులు తమ మండలానికి అవసరం లేదన్నారు. సమయపాలన పాటిస్తూ ప్రజలకు సేవ చేసే అధికారులను తాము వదులుకోబోమని అన్నారు. విధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు ఇకనైనా మేలుకొని ప్రజలకు అందుబాటులో ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి, వైద్యాధికారి వెంకటేశ్వర్లు, ఎంపీఓ తులసిరామ్, ఎస్సై రాణా ప్రతాప్, ఎంఈఓ జి వెంకట్, ఎఫ్ఆర్వో జి ప్రసాదరావు, విద్యుత్ శాఖ ఏఈ సతీష్, పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్ నాగేందర్, ఏపీఎం సత్యనారాయణ రాజు, ఏపీవో రవికుమార్, ఆర్ఐ తిరుపతిరావు పలుశాఖల అధికారులు, ఉద్యోగులు, వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు, నున్న రంగారావు, ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు, ధరావత్ రాంబాబు, నున్నా కృష్ణయ్య, పోతురాజు నాగరాజు, లకావత్ లచ్చు నాయక్, చౌడం నరసింహారావు, కోదుమూరి కోటేశ్వరరావు, రోకటి సురేష్, కొత్తగూడెం జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ రాథోడ్, తాళ్లూరి అచ్చయ్య, బానోత్ బాబు, రామిశెట్టి నాగేశ్వరరావు, రామిశెట్టి రాంబాబు, రఘు, ఆర్కే నాయుడు, ఉసికెల వెంకటేశ్వర్లు, రమేష్, కోట కుమార్ బాబు, గూగులోత్ శ్రీను, ఎస్కే మైబు, భూక్య అమ్మ, మంద దేవేందర్, కంచర్ల హరీష్, మిరియాల కిరణ్ కుమార్, పనితి వెంకటేశ్వర్లు, బోడ బాబూలాల్, మద్దిశెట్టి వంశీ, మాడుగుల నాగరాజు, కాలసాని నరసింహారావు, గూగులోత్ అనిల్ కుమార్, గూగులోత్ రాంబాబు, మండల నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను వెంటనే పంపిణీ చేయాలి



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-** తహసీల్దార్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు వచ్చి నెలలు గడుస్తున్నా ఇంతవరకు పంపిణీ చేయలేదని తక్షణమే వాటిని పంపిణీ చేయాలని సీపీఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నేత, గుండాల మాజీ సర్పంచ్ కొరం సీతారాములు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ మండలంలో కొత్తగా పెళ్లి అయిన వారికి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చేక్కులు వచ్చినెలలు గడుస్తున్నాయని, అవి ఆఫీసుల్లోనే మూలుగుతున్నాయని, ఈ చెక్కులు బౌన్స్ అయ్యే ప్రమాదం ఉందని వెంటనే అధికారులులబ్ధిదారులకు పంపిణీ చేయాలన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీ ల పేరుతో అనేక వాగ్దానాలు ఇచ్చిందని కొత్తగా పెళ్లి అయిన వధువులకు లక్ష రూపాయలతో పాటు తులం బంగారం కూడా ఇస్తామని వాగ్దానం చేసిందని ఈ వాగ్దానాన్ని అమలు చేయకపోగా తహసిల్దార్ ఆఫీస్ కు వచ్చిన చెక్కుల్ని పంపిణీ చేయకపోవడం విడ్డూరంగా ఉందని దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించ లేదనే విధంగా ఉందని అన్నారు. తక్షణమే మండల అధికారులు చొరవ తీసుకొని ఈ కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు వచ్చిన లబ్ధి దారులకుపంపిణీ చేయాలన్నారు.

# ప్రయాణికులు వాగులు దాటే ప్రయత్నం చేయొద్దు

## ఇల్లందు సి.ఐ. బత్తుల సత్యనారాయణ



**ఇల్లందు రూరల్, సూర్య (మేజర్ న్యూస్)-** భారీ వర్షాల నేపథ్యంలో పోలీస్ యంత్రాంగం అప్రమత్తం అయ్యారు. గత నాలుగు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంకలు అన్నికూడ ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఈ క్రమంలోనే ఇల్లందు నుండి మహబూబాబాద్ వెళ్లే ప్రధాన రహదారి చుట్టు ప్రక్కలా జండాల వాగు దగ్గర వున్నా కల్వర్ట్ తెగిపోవడం తో ప్రధాన రహదారి పై భారీగా వరద నీరు చేరింది. దీనితో వెంటనే పోలీస్ శాఖ అక్కడికి చేరుకొని ప్రయాణికులు ఎవ్వరు దాటకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. వరద ఉధృతం తగ్గాక వాహనాలు వెళ్ళవచ్చని సి.ఐ తెలిపారు. దింతో ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న పంట పొలాలు అంత కూడా నీట మునగటం తో రైతులు లబో దీబొమంటున్నారు.

# ఇంటిని కోల్పోయిన భద్రయ్య కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే

**మణుగూరు, సూర్య మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని రామనూజవరం ప్రాంతానికి చెందిన బాలిన భద్రయ్య ఇల్లు భారీ వర్షాల కారణంగా కూలిపోయింది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బాలిన భద్రయ్య ఇంటిని పరిశీలించి కుటుంబసభ్యులకు ఆర్థిక సహాయం అందజేసి ఆ కుటుంబానికిఇందిరమ్మ ఇళ్ళ పంపిణీలో ఇల్లు మంజూరు చేపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కారుఆక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న సింగరేణి యాజమాన్యం





## భారీ వృక్షాల కొమ్మలతో పొంచి ఉన్న ప్రమాదం

## ఏరియా టిబిజికెయస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి

**మణుగూరు, సూర్య (మేజర్‌న్యూస్) -** మణుగూరు సింగరేణి పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల ప్రాణాలతో ఏరియా సివిల్ డిపార్ట్ మెంట్ అధికారులు అటలు ఆడుతున్నారని ఏరియా టిబిజికెయస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి ఆరోపించారు. పాఠశాల బయట ప్రాంగణంలో పెద్దపెద్ద భారీ వృక్షాలు పెరిగి పైభాగం నుంచి దృఢమైన కొమ్మలు విరుగుతున్నాయని దానివల్ల పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల ప్రాణాలకు ప్రమాదం ఉందని బలహీన కొమ్మలను తొలగించాలని ఎన్నిసార్లు సివిల్ అధికారులకు విన్నవించిన పట్టింపు లేనట్టుగా వ్యవహరిస్తూ పిల్లల ప్రాణాలతో ఆటలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. పాఠశాలలో ఆర్వోప్లాంట్ మరమ్మత్తులకు గురై అనేక నెలలు గడుస్తున్న నేటివరకు పట్టించుకున్న నాథుడే కరువయ్యాడని తెలిపారు. పాఠశాలలో సరిపడా ఉపాధ్యాయులు, సిబ్బంది లేరని యాజమాన్యం ఇటీవల ఖాళీలు గుర్తించి సంబంధిత సబ్జెక్ట్ బోధనకు అడహక్ ప్రాతిపదికన ఇంటర్వ్యూలు నిర్వహించి నియామకాలు చేపడితే అధికారుల అలసత్వం వల్ల నేటికి నియామక మోక్షం జరుగలేదని ఆరోపించారు. సంబంధిత అధికారుల దృష్టిలోపం చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకు శాపంగా మారిందని తెలిపారు. కోట్లాది రూపాయలు వెచ్చించి పాఠశాల నిర్వహిస్తున్న పర్యవేక్షణ అధికారుల లోపం వల్ల యాజమాన్య లక్ష్యాలు నీరు కారుతున్నాయని తెలిపారు. సుమారుగా 690 మంది విద్యార్థులు చదువుతున్న పాఠశాలను శుభ్ర పరచడానికి సరైన క్లీనింగ్ సిబ్బందిని యాజమాన్యం చేపట్టకపోవడం వల్ల శుభ్రత లేక విద్యార్థులు రోగాల బారినపడే ప్రమాదం ఉందని తెలిపారు..పాఠశాల గోడలు పగిలి నీరు వస్తున్న సివిల్ అధికారులు దృష్టి పెట్టకపోవడం బాధాకరమని తెలిపారు. డైనింగ్ హాల్ షేడ్ రేకులు పూర్తిగా పగిలి వాటినుంచి నీరు కారుతుందనే అంశన్ని పలు మార్లు సివిల్ డిపార్ట్ మెంట్ వారి దృష్టికి తీసుక వెళ్లిన నేటి వరకు మోక్షం కలగలేదని పాఠశాలలో చదివే విద్యార్థులంటే వారికి లెక్క లేకుండా వ్యవహరిస్తున్నారని తెలిపారు.. పట్టణంలో ఉన్న విగ్రహాలకు ,ఆలయాలకు, హాస్పటల్ కు పనులు చేయమని ప్రజా ప్రతినిధులు కోరితే తక్షణమే స్పందించి పనులు పూర్తి చెసే అధికారులు సింగరేణి పేరిట నడుస్తున్న పాఠశాల పనుల పై సవతి తల్లి ప్రేమ చూపెట్టడం సరికాదని తెలిపారు. పాఠశాల నిర్వహణ లో సింగరేణి సియండి ఇచ్చే అదేశాలు మణుగూరు ఏరియా పాఠశాలలో సంబంధిత అధికారులు అమలు చేయడంలో అశ్రద్ద వహిస్తున్నారని భావి తరాలకు పునాది రాళ్ళుగా నిలిచే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కు బంగారు బాటలు వేసే భాధ్యత సంబంధిత అధికారులదే అని తెలిపారు.. ఇకనైనా సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వీడి పాఠశాలకు సరిపడా సిబ్బంది, మౌలిక వసతుల కల్పనలో శ్రద్ద చూపాలని అయన డిమాండ్ చేశారు.

# బుగ్గ వాగు ప్రక్షాళన లేకనే ప్రజలు ముంపుకు గురి అయ్యారు





## కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ ఎమ్మెల్యే బానోతు హరిప్రియ మండిపాటు

**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-** టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇల్లందు బుగ్గ వాగు ప్రక్షాళన పనులను వర్షాకాలం ముందుగానే చేపట్టడం మూలంగా ఇండ్లు ముంపుకు గురికాలేదని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ అన్నారు. బుధవారం వర్షం మూలంగా ముంపుకు గురి అయిన ప్రాంతాలను ఆమె సందర్శించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోనీ వరద ముంపు ప్రభావిత వార్డులైన 2,3,5,20 లలో బుగ్గ వాగు పొంగి వరదనీరు ఇళ్లల్లోకి చేరుకునీ, భయంతో వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆపద సమయంలో అన్నం పెట్టే కేసీఆర్ ను వదులుకొని చాతకాని, అసమర్ధ కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టి అనేక ఇబ్బందులు పడుతున్నామంటూ విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వంలో వర్షాకాలం వచ్చిందంటే ముందుగానే మున్సిపాలిటీని అప్రమత్తం చేసి బుగ్గ వాగు పూడిక తీత పనులను దగ్గర నుండి జరిపించే వారమని, తమ ప్రభుత్వ పాలనలో ఏనాడు ఇలాంటి దుస్థితి ఏర్పడలేదని అన్నారు. ప్రభుత్వం అశ్రద్ధ, మున్సిపాలిటీ పాలకుల చేతగాని తనం వల్లే ఈరోజు ఇలాంటి ఉపద్రవం వచ్చి పడిందని మండిపడ్డారు. మున్సిపాలిటీ పరిధిలోని ముంపు ప్రభావిత వార్డులలో ప్రజలకు ప్రభుత్వ పాలకులు, మున్సిపల్ పాలకులు ఎలాంటి కక్ష సాధింపు చేపట్టకుండా ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను ప్రతి ఒకరికి అందేలా కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, ఉద్యమ నాయకులు సిలివేరి సత్యనారాయణ,పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వర్ రావు, మండల అధ్యక్షుడు శీలం రమేష్, 11 వార్డు కౌన్సిలర్ జే కే శీను, 6 వార్డ్ కౌన్సిలర్ తోట లలిత శారద, 2 వార్డు కౌన్సిలర్ కటకం పద్మావతి,ఇల్లందు పట్టణ కమిటీ, ఎండి జబ్బర్, అబ్దుల్ నబీ, గిన్నారపు రాజేష్, రాచపల్లి శీను, సామల రవితేజ, సంద ప్రవీణ్,ఎలమందల వాసు, నారపాక వసంతరావు, హరి ప్రసాద్ యాదవ్, ఎస్ కే సర్దార్, బి సత్యనారాయణ, రఘువీర్ రెడ్డి, మునిగంటి శివ, దేరంగుల పోశం, ఘాజి, ఇంతియాజ్, నెమలి ధనలక్ష్మి, కొక్కు సరిత,నారాయణమ్మ, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తిరుమలకుంటలో కూలిన ఇల్లు



**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)-** ఇటీవల కురుస్తున్న వర్షాలకు మండలంలోని ఓ ఇల్లు కూలిపోయింది. మండల పరిధిలోని తిరుమలకుంట గ్రామానికి చెందిన మడకం బాబూరావు ఇల్లు వర్షాలకు గోడలు బాగా నానడంతో బుధవారం కూలిపోయింది. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేక పోవడంతో పెద్ద ప్రమాదమే తప్పింది. కాగా విషయం తెలుసుకున్న అశ్వారావుపేట తహశీల్దార్ కృష్ణప్రసాద్ తిరుమలకుంట వెళ్ళి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. వివరాలు సేకరించారు.



# కమ్యునిటి హెల్త్ సెంటర్‌ను తనిఖీ చేసిన జారె





**అశ్వారావుపేట సూర్య, మేజర్‌న్యూస్)-** మండల కేంద్రంలో అశ్వారావుపేటలో గల ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను స్థానిక శాసన సభ్యులు జారె ఆదినారాయణ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వైద్యశాలలో రికార్డులు పరిశీలించి వైద్యులతో మాట్లాడుతూ హాస్పిటల్ కి వచ్చే రోగుల పట్ల ఉదాసీనంగా ఉంటూ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు. అనంతరం నూతనంగా ప్రారంభించిన డయాలసిస్ సెంటర్‌ను పరిశీలించారు. హాస్పటల్లో చికిత్స పొందుతున్న వారందరిని ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలను జారె తెలుసుకున్నారు. నూతనంగా పేపర్ బోర్డు వారి సహకారంతో నిర్మిస్తున్న భవనాన్ని త్వరగా పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు జూపల్లి ప్రమోద్, రాంబాబు, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# కొండరెడ్ల గ్రామాల్లో ముగిసిన గ్రామ సభలు

## 516 మందికి కుల దృవీకరణ పత్రాలు పంపిణీ



**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)-** ఐటిడిఎ పిఓ ఆదేశాల మేరకు ప్రధానమంత్రి జంజాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ పథకంలో భాగంగా మండలంలోని కొండరెడ్ల గ్రామాల్లో ప్రత్యేక గ్రామ సభలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం జరిగిన గ్రామ సభ కార్యక్రమంలో పాల్గొన్న తహశీల్దార్ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ మండలంలో కొండరెడ్లు నవశింసు గ్రామాలైన సుద్దగోతులగూడెం, నడిమిరెడ్డిగూడెం, గోగులపూడి, గాండ్లగూడెం, బండారుగుంపు, తిరుమలకుంట, రెడ్డిగూడెం తదితర గ్రామాలలో గత నెల 27వ తేదీ నుండి నేటి వరకూ గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ గ్రామ సభల ద్వారా కుల దృవీకరణ పత్రములు లేని 516 మందికి కుల దృవీకరణపత్రాలు మంజూరి చేయడం జరిగిందన్నారు. అదే విధంగా ఆధార్ కార్డులు లేని వారికి ఆధార్ నమోదు, బ్యాంక్ ఖాతాలు లేని వారికి బ్యాంకర్‌ల సహాయంతో బ్యాంకు ఖాతాలను చేయించడం జరిగిందన్నారు. అదే విధంగా ప్రత్యేక మెడికల్ బృందాలచే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య శిబిరాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ డేవిడ్‌రాజు, నాయబ్ తహశీల్దార్ రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ రమేష్, శ్రీశైలం, రికార్డు అసిస్టెంట్‌లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఒరిగిన విద్యుత్ స్తంభం పాఠశాలకు పొంచి ఉన్న ప్రమాదం

## వెంటనే చర్యలు తీసుకొని మరమ్మతులు చేపట్టాలి





**అశ్వాపురం, సూర్య (మేజర్‌న్యూస్) -** మండల పరిధిలో చింతిర్యాల కాలనీ పాఠశాల సమీపంలో ఉన్నటువంటి విద్యుత్ లైన్ స్తంభం అకాల వర్షాల వల్ల పూర్తిగా ఒక పక్కకి ఒరిగిపోవడంతో ప్రమాదం పొంచి ఉందని, వెంటనే మరమత్తులు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. అదే స్తంభానికి ట్రాన్స్ పారం కలిగి ఉండటం వలన ప్రమాదం సంభవిస్తుందని ఈ విషయంపై సంబంధిత మండల విద్యుత్ శాఖ అధికారులు దృష్టికి తీసుకువెళ్లిన స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల పాఠశాలకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని, సంబంధిత శాఖ ఉన్నతాధికారులు వెంటనే చర్యలు తీసుకొని మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

## రైతాంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి



టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – గత నాలుగు రోజులుగా రాష్ట్రంలో కురుస్తున్న వర్షాల కారణంగా రైతులు ప్రజలు తీవ్రంగా నష్టపోయిన వారిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాలుగా ఆదుకోవాలని బుధవారం ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు జరుపుల సుందర్ డిమాండ్ చేశారు. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా పత్తి, మొక్కజొన్న, వరి, మిరప, కంది లాంటి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, అనేక జిల్లాలలో ఇండ్లలో నీళ్లు చేరి ఆస్తి నష్టం జరిగిందని, ప్రాణ నష్టం, పశువులు, వాహనాలు వరదకు కొట్టుకుపోయి చాలా నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన పంట పొలాలను తక్షణమే వ్యవసాయ అధికారులు అంచనా వేసి, ఎకరాకు రూ. 30వేలు, గేదెలకు రూ. 75వేలు, మేకలకు రూ. 15వేలు, ఎడ్లకు రూ. 50వేలు ఇవ్వాలని, చనిపోయిన వారి కుటుంబానికి రూ. 25 లక్షలు, వాహనాలకు అంచనా వేసి పరిహారం తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కొట్టుకుపోయిన బ్రిడ్జిలు రహదారులను తక్షణమే మరమ్మతు చేయాలని డిమాండ్ చేశారు.

## వాగులో పడి రెండు దుక్కిటెద్దులు మృతి



ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– ప్రమాదవశాత్తు వాగులు మునిగి రెండు దుక్కిటేద్దులు చెందిన ఘటన మండల పరిధిలోని రాఘవపురం పంచాయతీ కొత్త సీతానగరం గ్రామంలో బుధవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కొత్త సీతానగరం గ్రామానికి చెందిన గిరిజన రైతు పూనెం లక్ష్మయ్య తన రెండు దుక్కిటేద్దులను జల్లేరు వాగుకు కొంత దూరంలో ఉన్న ఎద్దుల పాక వద్ద కట్టివేయగా అవతల ఒడ్డున ఉన్న ఎద్దులను చూసి ఈ రెండు దుక్కెడ్దులు అటువైపు వెళ్లే ప్రయత్నంలో ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులో పడి మునిగిపోయి మృతి చెందాయని తెలిపారు. ఎద్దుల విలువ సుమారు రూ 1 లక్ష వరకు ఉంటుందని తెలిపారు. ఘటనస్థలికి పశుసంవర్ధక శాఖ రోల్లకంటి రమేష్ బాబు ఘటనస్థలికి చేరుకొని పంచనామా నిర్వహించారు. వ్యవసాయ ఆధారమైన రెండు దుక్కి పెద్దులు ఒకేసారి పడడంతో బాధిత రైతు పూనం లక్ష్మయ్య కన్నీరు మున్నేరుగా విలపించారు. ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## జలదిగ్బంధంలో రాయగూడెం గ్రామం



ఆళ్లపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)– మండల పరిధిలోని రాయి గూడెం గ్రామం కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా గ్రామం చుట్టూ ఉన్న కిన్నెరసాని జల్లేరు వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో గ్రామం జలదిగ్బంధంలో ఉన్నది ఏ అవసరానికైనా రాయగూడెం గ్రామ ప్రజలు మండల కేంద్రానికి రావాల్సిందే. కిన్నెరసాని జల్లేరు వాగుల వంతెన లేకపోవడంతో చుట్టూ రానుబోను కాచినపల్లి మీదుగా మండల కేంద్రానికి వచ్చేవారు ఆ మార్గంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కల్వర్టు కొట్టుకుపోవడంతో ప్రజలు గ్రామానికి పరిమితమయ్యారు. వ్యవసాయ భూములు కూడా వాగు అవతల ఉండటంతో చేను పనులకు కూడా పోయే పరిస్థితి లేదు. ఏదైనా అత్యవసర అనారోగ్య సమస్య ఏర్పడితే ఏమవుతుందోనని భయాందోళన చెందుతున్నారు. స్థానిక ఎస్సై రతీష్ రాయగూడెం చేరుకొని తెగిపోయిన కల్వర్టును పరిశీలించి తాత్కాలికంగా కల్వర్టు ఏర్పాటు చేస్తామని గ్రామస్తులకు తెలిపారు.

## వాగుల్లో వరదకు కొట్టుకుపోయిన ఇద్దరు వ్యక్తులు



ఒకరు గల్లంతు, మరొకరిని కాపాడిన గ్రామస్తులు





టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – విస్తృతంగా కురుస్తున్న వర్షాలకు వాగులు పొర్లి ప్రవహిస్తున్నాయి. ఇప్పటికే టేకులపల్లి మండలంలో ఇద్దరు వ్యక్తులు మృతిచెందిన సంఘటన మరవకముందే బుధవారం మరో రెండు సంఘటనలు చోటు చేసుకున్నాయి. మండలంలోని తుర్కుగూడెం సమీపంలోని పెద్దవాగులో కొత్తగూడెం మండలం బేతంపూడి రైల్వే స్టేషన్ గ్రామానికి చెందిన బానోత్ రవికిరణ్ ప్రమాదవశాత్తు వరద తాకిడికి కొట్టుకుపోతుండగా గమనించిన సమీపంలోని గ్రామాల్లోని యువకులు గుర్తించి వాగులో కొట్టుకు పోతున్న వ్యక్తిని యువకులు జాటోత్ నరేష్, నూనావత్ లాలు, భూక్యా వీరులు రక్షించారు. మరో సంఘటన మండలంలోని బర్లగూడెం పంచాయతీ జంగాలపల్లి గ్రామంలో జరిగింది. నారగోని సుధాకర్ అనే వ్యక్తి పశువుల కాపరి. పశువులకు వెళ్లి ఇంటికి రాక పోవడంతో వెతుకులాడుతున్నారు. ఆయన బుర్రదొడ్డి వాగులో గల్లంతు అయి ఉంటాడని అనుమానిస్తున్నారు. దీనితో బోడు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో గాలింపు చర్యలు చేపట్టారు.

## ఉగ్రరూపం దాల్చిన కిన్నెరసాని పొంచి ఉన్న ప్రమాదం





ప్రజలలు వాగులు దాటే ప్రయత్నం చేయొద్దు : స్థానిక ఎస్సై రతీష్

ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – కుండపోతగా కురుస్తున్న భారీ వర్షాలకు కిన్నెరసాని నది ఉగ్రరూపం దాల్చింది. ఆళ్లపల్లి నుండి జిల్లా కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారి రాయపాడు వద్ద ఉన్న వంతెన పూర్తిగా నీట మునిగింది. సోమవారం ఇదే వంతెన దాటే క్రమంలో టేకులపల్లి మండలం లచ్చగూడెం గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు గల్లంతై మృతి చెందిన నేపథ్యంలో స్థానిక ఎస్సై రతీష్ అలాగే బోడు ఎస్సై శ్రీకాంత్ వంతెనకి ఇరువైపులా తమ సిబ్బందితో గస్తి ఏర్పాటు చేసి వాగవైపు ఎవరు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు ఎవరు వాగులు దాటే ప్రయత్నం చేయొద్దని సూచించారు. ప్రమాదం సంభవిస్తే తక్షణమే స్థానిక స్టేషన్ కి సమాచారం అందించాల్సిందిగా కోరారు. పొంగిపొర్లుతున్న వాగులను చెరువులను కుంటలను కూలిపోయిన కల్వర్టులు రహదారులను స్థానిక ఎంపీడీవో రవి తాసిల్దార్ శకుంతల తమ సిబ్బందితో కలిసి పరిశీలించి పై అధికారులకు నివేదికలు పంపారు.

## తాగ్గూడెంలో వైభవంగా సమ్మక్క - సారలమ్మ గద్దె ప్రతిష్ఠ

### పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) – మండలం పరిధిలోని తొగ్గూడెం తండాలో నూతనంగా నిర్మించిన నిర్మించిన సమ్మక్క – సారలమ్మ గుడిలో వైభవంగా గద్దె ప్రతిష్టను నిర్వహించారు. బుధవారం గిరిజన సంప్రదాయంలో పూజలు జరిపారు. పూజా కార్యక్రమాల్లో డిసిఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని అభిషేకాలు చేసారు. ఈ సందర్భంగా నిర్వాహకులను కొత్వాల అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, నిర్వాహకులు దారావత్ చంద్రకళ, తారాచంద్, కాంగ్రెస్ నాయకులూ కీసర రామ్మూర్తి, భూక్యా గిరిప్రసాద్, కాపర్తి వెంకటాచారి, గంధం నర్సింహారావు, బాలాజీ, కామచారి, అజ్మీరా రమేష్, గంధం సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి ఉత్తమఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన షేక్. మస్తాన్ వలి



దమ్మపేట, సూర్య(మేజర్‌న్యూస్) – మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులుగా పనిచేసి ఇటీవల గండుగులపల్లి పాఠశాలకు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు షేక్ మస్తాన్ వలి జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక అయ్యారు. ఈ క్రమంలోనే నేడు జరగబోయే భారత రాష్ట్రపతి, భారతరత్న, సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా గురువారం జరిగే గురుపూ జోత్సవం కార్యక్రమంలో భాగంగా అవార్డును అందు కొనున్నారు. ఈ క్రమంలోనే దమ్మపేట జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యా యులుగా పనిచేసినందుకుగాను హై స్కూల్ ప్రధానోపాధ్యాయుల విభాగంలో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ఆయనకు ప్రకటించడం పట్ల ఉపాధ్యాయులు షేక్ మస్తాన్ వలి ఒక ప్రకటనలో హర్ష వ్యక్తం చేశారు. ఈ దిశలోనే నేడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ సమక్షంలో అవార్డును అందుకోవడం జరుగుతుందని తెలిపారు గత 24 సంవత్సరాల నుండి ఉపాధ్యాయ వృత్తిలో లంకపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయునిగా, దమ్మపేట మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఆర్పిగా జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా సేవలు అందించడం జరిగిందన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో సేవలందించిన దానికి గాను అవార్డును ఎంపిక చేయడం దమ్మపేటలోని తన సహచర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు, సహకారం ఎంతో ఉందన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారిణి కేసరి లక్ష్మి అవార్డుకి ఎంపికైన షేక్ మస్తాన్ వలీని అభినందించారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల్లో వాటా చెల్లించాలి

### తక్షణమే వేతనాలను పెంచాలి

### ఏఐటీయూసీ రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య

**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్)** – సింగరేణికి ఈ సంవత్సరం అనగా 2023- 24 ఆర్థిక సంవత్సరానికి గాను వచ్చిన లాభాల్లో నుండి పర్మినెంట్ కార్మికులతో పాటు కాంట్రాక్ట్ కార్మికులందరికీ లాభాల్లో వాటా చెల్లించాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్-ఏఐటియుసి కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కృష్ణాపర్ డిమాండ్ చేశారు. బుధవారం కొత్తగూడెం కార్పొరేటు పరిధిలోని ఇల్లందు బంగ్లోస్ వద్ద కాంట్రాక్ట్ కార్మికుల గేట్ మీటింగ్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ సింగరేణిలో వేల కోట్ల రూపాయలు లాభాలు రావడానికి కాంట్రాక్టు కార్మికుల శ్రమ ఉన్నదని వారి శ్రమకు గుర్తింపు నివ్వాలని,పర్మినెంట్ కార్మికులకు చెల్లిస్తున్నట్లుగా ఈసారి కాంట్రాక్ట్ కార్మికులకు కూడా వాటా చెల్లించాలని డిమాండ్ చేశారు. అనేక సంవత్సరాల నుండి వేతనాలు పెంచకుండా గత ప్రభుత్వం, యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించాయని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా జీవో నెంబర్ 22 ప్రకారం వేతనాలు చెల్లించడానికి చర్యలు తీసుకోకవడంలో తీవ్ర జాప్యం జరుగుతుందని దీనివల్ల కాంట్రాక్ట్ కార్మికులు ఆర్థికంగా నష్టపోతున్నారని, ఆవేదనకు గురవుతున్నారని తెలిపారు. గత నెల



31వ తేదీన ముఖ్యమంత్రి సమక్షంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సారధ్యంలో ప్రజాసంఘాలతో జరిగిన చర్చల సందర్భంగా కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన ప్రభుత్వం తక్షణమే వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. సమస్యల పరిష్కారానికి ఏఐటియుసి ఆధ్వర్యంలో జరిగే పోరాటాలకు కాంట్రాక్ట్ కార్మికులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర్లు, విష్ణు, చంద్రశేఖర్, అన్వర్, రమేష్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎంపీ



**టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)** – టేకులపల్లి మండలం లచ్చగూడెం గ్రామ నివాసులు గత మూడు రోజుల క్రితం రాయిపాడు సమీపంలోని కిన్నెరసాని వాగులో కొట్టుక పోయి ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. మృతుల కుటుంబాలను మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడు పోరిక బలరాం నాయక్ బుధవారం లచ్చగూడెం గ్రామాన్ని సందర్శించి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకొంటుందని ఎంపీ భరోసానిచ్చారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం ఒక్కర్కరికి రూ.5 లక్షల చొప్పున రెండు కుటుంబాలకు రూ.10 లక్షలు పరిహారాన్ని అందజేసిందన్నారు. ఈ కార్యక్రమం లో అధికారులు తహశీల్దార్ నాగాభవాని, ఎంపిడిఓ రవీందర్ రావు, ఎంపిఓ గణేష్ గాంధీ, సిఐ తాటిపాముల సురేష్, కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్, రెడ్యానాయక్, మధురెడ్డి, భద్రు నాయక్, బోడ మంగీలాల్ నాయక్, ఈది గణేష్, సంజయ్, శివ, ప్రసాద్, పోషాలు, మాదే మధు, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో శాంతి సామరస్యాలు, ఆనందకరమైన జీవితం దైవభీతితోనే సాధ్యం

### జమాతే ఇస్లామి హింద్ రాష్ట్ర కార్యదర్శి ప్రముఖ సైకాలజిస్ట్ సాదిక్ అహ్మద్, పాస్టర్ దేవదానం

**పల్లి, సూర్య (మేజర్‌న్యూస్)** – సమాజం లో శాంతి సామరస్యాలు,, ఆనందకరమైన నైతికోన్నత జీవితం, దైవభీతితోనే సాధ్యమని జమాతే ఇస్లామి హింద్ రాష్ట్ర కార్యదర్శి ప్రముఖ సైకాలజిస్ట్ సాదిక్ అహ్మద్, పాస్టర్ దేవదానంలు అన్నారు. బుధవారం రామవరం వర్తక సంఘం, జమాతే ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో రామవరం మార్కెట్ సెంటర్‌లో " రండి! దైవ భీతి ఆధార సత్ సమాజ నిర్మించుకుందామనే అంశంపై జరిగిన గొప్ప ధార్మిక సమావేశం," నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడాతూ, మానవులందరికీ సృష్టి కర్త అయిన దేవుడు ఒక్కడే అని, మానవులందరూ ఒకే దేవుని దాసులని ఒకరు ఎక్కువ మరొకరు తక్కువ అన్న భావన విడనాడాలని కోరారు. మహిళల మీద జరుగుతున్న అత్యాచారాలకు మూల కారణం అయిన మద్యంను నిషేధించేలా మనమంతా కలిసి కృషి చేయాలని కోరారు. చిన్ననాటి నుంచే పిల్లలకు పెద్దలను, ముఖ్యంగా మహిళలను గౌరవించే సంస్కృతి సాంప్రదాయాలు నేర్పించాలన్నారు. ప్రతి ఒక్కరూ సకల చెడులకు దూరంగా నైతిక విలువలతో కూడిన జీవితాన్ని కలిగిన జీవించాలని, అప్పుడే సమాజంలో సఖ్యత, శాంతి సాధ్యమన్నారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా అధిక సంఖ్యలో వివిధ మతాల స్త్రీ, పురుషులు పాల్గొన్నారు. ఈ



కార్యక్రమంలో జమాతే ఇస్లామి హింద్ అధ్యక్షుడు షేఖ్ అబ్దుల్ బాసిత్, వర్తక సంఘం సభ్యులు నజీర్ , జాకీర్, జమాత్ సభ్యులు రబ్బాని, షమీం, మౌలానా రహ్మతుల్లాహ్, అజ్మత్, ఇర్ఫాన్, ఇమామ్ షరీఫ్, ఆలం, మసీదు అధ్యక్షుడు సత్తార్, హరి, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మనపల్లి సాయమ్మ చెరువు అలుగు పడి ఉధృతంగా ప్రవహించిన నీరు

### శిథిలావస్థలో ప్రమాదకరంగా ఉన్న వంతెన



**టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)** – టేకులపల్లి మండలం బొమ్మనపల్లి సాయమ్మ చెరువు అలుగు పడి ఉధృతంగా ప్రవహించింది. దానికి సమీపంలోని వంతెన శిథిలావస్థలో ఉండి ప్రమాదకరంగా మారడంతో ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా ఉండేందుకు టేకులపల్లి సబ్ ఇన్స్పెక్టర్ పోగుల సురేష్ తన సిబ్బందితో దగ్గరుండి ఆ ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్ర ధర్మయ్య గౌడ్, నారందాసు నరసింహారావు, మొగలగాని రాజు గౌడ్, యాసారపు నర్సయ్య గౌడ్, మొగలగాని శ్రీనివాస్ గౌడ్, వల్లాల కృష్ణ గౌడ్, నల్లమాస శంకర్ గౌడ్, వీరసరపు మధుసూదన్ గౌడ్, ధరావత్ హరినాయక్, బానోతు కిషన్ నాయక్ తదితరులు ఉన్నారు.

# వరదల్లోకొట్టు పోయిన మోటార్లకు తక్షణమే నష్టపరిహారం ఇవ్వాలి



### సీతారామ ప్రాజెక్టు కాలవ గండి వెంటనే పూడ్చాలి

### ఆదివాసి గిరిజన రైతులను ఆదుకోవాలి

### తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం

**పాల్వంచ,సూర్య (మేజర్‌న్యూస్)**- మండలపరిధిలోని రైతు సంఘం(ఏఐకేఎస్ ) ఆధ్వర్యంలో తోగూడెం నాగారం నారాయణరావుపేట తందలబోరు బంద్రుగొండ గంగాదేవి గొప్ప కోయ గట్టు తదితర గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. రైతాంగం కష్టపడి పెట్టుబడులు పెట్టి చేతికందే టైములో వరి పత్తి మిర్చి పంటలు, కరెంటు మోటార్లు, పూర్తిగా వరదల్లో కొట్టుకుపోయి రైతుతాంగానికి భారీ నష్టం జరిగిందని రైతు సంఘం జిల్లా కార్య దర్శి ముత్యాల విశ్వనాదం ఆవేదన వ్యక్తం చేసారు. ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పలు ప్రాంతాల్లో రోడ్లకు గండ్లపడి పంట పొలాలు మోటార్లు పైపులైన్లు కట్టుకుపోయాయని తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సీతారాం ప్రాజెక్టు కు భారీ గండి బడి బంద్రుగొండ దగ్గర కోయ గట్టు ఆదివాసి గిరిజన రైతులకు సుమారు 100 ఎకరాలు పైన పంట నష్టం వాటిల్లిందన్నారు. దీనిపై సీతారాం ప్రాజెక్టు అధికారులు వెంటనే స్పందించి కెనాల్ గండి వెంటనే పూడ్చి రైతులను ఆదుకోవాలని పంట నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి రూ 25వేలు నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వ అధికారులు వ్యవసాయ అధికారులు నిష్పక్షపాతంగా సర్వే నిర్వహించి ప్రభుత్వానికి, కొత్తగూడెం స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకి నివేదిక అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ పర్యటనలో సిపిఐ పాల్వంచ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు భూక్యా విజయ్, వైయస్ గిరి, ఎస్కే లాల్ పాషా, బానోత్ రంజిత్, బాదావత్ శ్రీనివాసరావు, జరుపల బాలకృష్ణ, చంచలపురి శివరామకృష్ణ, లక్ష్మయ్య, తదితర రైతులు పాల్గొన్నారు.

# జలమయమైన లోతట్టు ప్రాంతాల ను పరిశీలించిన సీపీఎం ప్రతినిధి బృందం

**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)**- భారీ వర్షాల మూలంగా కూలిన ప్రతి ఇంటికి యుద్ధ ప్రాతిపదిక మీద రూ 50వేలు చెల్లించాలని, నీట మునిగిన పంట పొలాలకు ప్రతి ఎకరానికి రూ 50 వేలు చెల్లించాలని సిపిఎం పార్టీ ఇల్లందు మండల కార్యదర్శి అబ్దుల్ నబీ రాష్ట్ర ప్రభుత్వాన్ని



డిమాండ్ చేశారు.భారీ వర్షాలకు జలమయమైన లోతట్టు ప్రాంతాలను సిపిఎం ప్రతినిధి బృందం బుధవారం పరిశీలించారు.ఇల్లందు పట్టణంలోని బుగ్గ వాగు బుగ్గ వాగు పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న బర్లపెంట దొ నంబర్ బస్తీ ఎరకల బస్తీ స్టేషన్ బస్తీ,సత్యనారాయణ పురం, పాత ఇల్లందు, ఎల్బీఎస్ నగర్, వీ డీ ఓస్ కాలని శివారులలో ఇళ్లన్నీ జలమయమయ్యాయని, ఇదే బుగ్గ వాగు కు ప్రాంతంలోని రాజీవ్ నగర్ శివారులోని పంట పొలాలు చేలు జలమయమయ్యి నీట మునిగాయని, వరి, కంది, మొక్కజొన్న, మిర్చి, పత్తి తదితర పంటలు వేలాది ఎకరాలు వరదల కారణంగా మేట మారినపడి ధ్వంసం అయ్యాయన్నారు. ప్రభుత్వం సత్వరం పునరావాస కేంద్రాలు, వైద్య బృందాలను ఏర్పాటు చేసి తక్షణ సహాయం అందించాలని, ఇళ్లల్లో పప్పు బియ్యం ఉప్పులు అన్నీ కూడా నీట మునిగి పోవడంతో తినడానికి మిగలకుండా పోయాయని అర్థాకలి తో వారు అలమటిస్తున్నారని వారిని ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆలేటి కిరణ్ కుమార్, తాళ్లూరి కృష్ణ ,మన్యం మోహన్ రావు, వాసం రాము, దారావత్ రాందాసు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వక్త శిక్షణా తరగతులు

## స్టెప్ ప్రిన్సిపాల్, తెలంగాణ సమన్వయకర్త డా. బి.కృష్ణయ్య



**కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) –** ఈ నెల 14, 15 తేదీల్లో డిగ్రీ నుండి పీజీ వరకు చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు ఉచిత వక్త శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు స్టెప్ ప్రిన్సిపాల్, తెలంగాణ సమన్వయకర్త డా.బి.కృష్ణయ్య బుధవారం ప్రకటనలో తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థుల్లో ఆవరించిన ఆత్మన్యూనతా భావాన్ని పోగొట్టి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపి, తద్వారా వారు అనుకున్న లక్ష్యాలకు చేర్చడానికి ఈ వక్తా శిక్షణా తరగతులు ఎంతో ఉపయుక్తం కాగలవని ఆయన తెలిపారు. కాగా ఈ శిక్షణా తరగతుల్లో పాల్గొనే విద్యార్థినీ, విద్యార్థులకు ఉచిత భోజనం, వసతిలతోపాటు పార్టిసిపేషన్ సర్టిఫికెట్ అందజేయనున్నట్లు ఆయన వెల్లడించారు. తరగతులు గుంటూరు జిల్లా, తుళ్లూరు మండలం, నెక్కల్లు గ్రామంలో ఉన్న శ్రీరంగారావు- సావిత్రమ్మ ధ్యాన కేంద్రంలో జరుగుతాయన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో హౌ టు ఓవర్ కమ్ స్టేజి ఫియర్, కంటెంట్ ప్రిపరేషన్, బాడీ లాంగ్వేజ్, వాయిస్ మోడ్యులేషన్, గోల్ సెట్టింగ్, ఫస్ట్ స్పీచ్ ప్రిపరేషన్, నవరసాలు, ఎథిక్స్ ఆఫ్ స్పీకర్ అనే అంశాలను "స్టెప్" (స్టూడెంట్స్ టీచర్స్ ఎడ్యుకేటర్స్ పేరెంట్స్) నిర్వాహకులు, ప్రముఖ సైకాలజిస్ట్, డాక్టర్. ప్రత్యూష సుబ్బారావు, ప్రముఖ ప్రొఫెసర్ అరవింద్ తదితరులు బోధిస్తారని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు 9963188715, 8367073223 నెంబర్లకు ఫోన్ చేసి, పేరు రిజిష్టర్ చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

# ఎన్‌సిడబ్ల్యూఎ ఉద్యోగులకు క్వార్టర్స్ కౌన్సిలింగ్

## సింగరేణి కొత్తగూడెం ఏరియా యాజమాన్యం



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) –** సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని ఎన్‌సిడబ్ల్యూఎ ఉద్యోగులకు క్వార్టర్స్ కౌన్సిలింగ్‌ను బుధవారం నిర్వహించారు. క్వార్టర్స్ కౌన్సిలింగ్ కు 46 మంది ఉద్యోగులు దరఖాస్తులు చేసుకున్న వారి యొక్క అర్హత, కేటగిరి, పదవిని బట్టి పూర్తి పారదర్శకతతో వారికి క్వార్టర్స్‌ను కౌన్సిలింగ్‌ను నిర్వహించి వారికి క్వార్టర్స్‌ను కేటాయించారు. 46 దరఖాస్తులకు గాను 19 మంది వారి అర్హతకు తగిన క్వార్టర్స్‌ను తీసుకోగా, 04 మంది కౌన్సిలింగ్‌కి హాజరై క్వార్టర్స్ తీసుకోలేదు, 23 మంది కౌన్సిలింగ్‌కు హాజరు కాలేదు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఎస్‌ఓటు జిఎం జీవి కోటిరెడ్డి, డిజిఎం (పర్సనల్) బి.శివకేశవరావు, ఎజిఎం (సివిల్) సిహెచ్.రామకృష్ణ, సీనియర్ పిఓ ఎం.మురళి, జి.సంఘమిత్ర, కొత్తగూడెం ఏరియా ఏ.ఐ.టి.యు.సి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జే.గట్టయ్య, ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఆఫీస్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది, క్వార్టర్స్ కౌన్సిలింగ్‌కు హాజరైన ఉద్యోగులు పాల్గొన్నారు.

# రిసెప్షన్ వేడుకల్లో ఎమ్మెల్యే పాయం



**మణుగూరు, సూర్య (మేజర్‌న్యూస్) –** మండలం పరిధిలో రామాంజరం గ్రామానికి చెందిన పల్లపు వెంకటేశ్వరరావు, సునీత కుమార్తె మధురిమ(రజిత)-రవిచంద్ర వివాహ రిసెప్షన్ వేడుకల్లో స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొని నూతన వధూవరులకు ఆశీర్వదించి నూతన వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వర్షానికి కోతకు గురైన సూరారం రోడ్డు





రోడ్డుకు మరమ్మత్తు చేయ్యాలని సిపిఐ ఎంఎల్ ప్రజా పందా డిమాండ్

**జూలూరుపాడు,సూర్య (మేజర్ న్యూస్)-** గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జూలూరుపాడు,సూరారం గ్రామాల మధ్య గల రోడ్డు కోతకు గురైందని, రోడ్డుకు వెంటనే మరమ్మత్తులు గ్రామాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ ప్రజా పందా మండల కార్యదర్శి బానోతు ధర్మ మండల అధికారులను కోరారు. ఈ సందర్భంగా ధర్మ మాట్లాడుతూ జూలూరుపాడు మండల పరిధిలో సూరారం రోడ్డు మార్గం వీరభద్రపురం సమీపంలో ఉన్న సీతారామ ప్రాజెక్ట్ కాలువపై బ్రిడ్జి నిర్మించారని, బ్రిడ్జి ఇరువైపులా మట్టితో రహదారి నిర్మాణం చేపట్టగా గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షానికి కోతకు గురైందని తెలిపారు. రోడ్డు కోతకు గురవడంతో వాహనదారులు, మండల కేంద్రానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, సంబంధిత అధికార యంత్రాంగానికి సమాచారం అందించిన స్పందన కరువైందన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో మండల అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా యంత్రాంగం స్పందించి కోతకు గురైన రోడ్డుకు మరమ్మతులు చేపట్టి ప్రజలకు, వాహనదారులకు అందుబాటులోకి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు లింగాల వీరభద్రం, రైతుసంఘం నాయకులు నాగేశ్వరావు, ఇరప రాజు, కొర్ర నర్సింగ్, ఊకె రమేష్, ఆంగోతు గోపాల్, బానోతు మలుసూర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌కు ఫీల్డ్ అసిస్టెంట్ల వినతి పత్రం

## ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలి



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) –** మండలంలోని వివిధ గ్రామాల్లో జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ కు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ వారి సమస్యలను వివరించారు. వారు మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకంలో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న తమను ప్రభుత్వ శాశ్వత ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు పే స్కేల్ వర్తింపచేయ్యాలని, 4779 సర్కులరును రద్దు చేసి, లిస్టు-3 కింద ఉద్యోగాలు కోల్పోయిన వారిని ఉద్యోగాల్లోకి తీసుకోవాలని తెలిపారు. పెరిగిన నిత్యవసర సరకుల ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ 35 వేలు ఇవ్వాలని, ఫీల్డ్ అసిస్టెంట్లకు హెల్త్ కార్డులు,జీవిత బీమా కల్పించాలని, గత ప్రభుత్వంలో పని చేసి కోల్పోయిన 31 నెలల జీతాలను ఇవ్వాలని కోరారు. అర్హత, అనుభవం కలిగిన ఫీల్డ్ అసిస్టెంట్లకు ప్రమోషన్లు కల్పిస్తూ, మండల పరిధిలో బదిలీ కల్పించాలని అన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు విధి నిర్వహణ సమయంలో మరణించిన వారికి రూ 10 లక్షల ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయాలని కోరారు. ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను ప్రభుత్వ ప్రజల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం మండల అధ్యక్షులు గుగులోతు నగేష్, ఉపాధ్యక్షులు రవి, భానోత్ వీరభద్రం, హరి కిషన్, రమేష్, బాల్య, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలి

## ఎస్‌హెచ్‌ఓ జి.రమణారెడ్డి



**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) –** మండలంలో గణేష్ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని ఎస్‌హెచ్‌ఓ జి.రమణారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకోసం ముందుగా నిర్వాహకులు తాము ఏర్పాటు చేసే గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, నిమజ్జనం తేదీ, నిమజ్జనం ప్రదేశం మొదలైన సమాచారంతో తెలంగాణ పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్సైట్ ద్వారా మండపాల నిర్వాహకులు పూర్తి వివరాలను నమోదు చేసుకొని రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న అనంతరం పోలీసుస్టేషన్‌లో ఆన్లైన్ ద్వారా అనుమతులు జారీ చేయడం జరుగుతుందని, గణేష్ మండపాలు ప్రజలకు, ట్రాఫిక్‌కి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలన్నారు. మండపాల ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని, గణేష్ మండపాల కొరకు విద్యుత్ శాఖ వారి అనుమతితోనే కనెక్షన్ తీసుకోవాలని, షాక్ సర్క్యూట్ జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు మండపాల బాధ్యత వహించే వారి వివరాలుపేరు, ఫోన్ నెంబర్లతో కూడిన ఫ్లెక్సీలను మండపంలో ఏర్పాటు చేయాలి, వృద్దులు చదువుకునే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా తక్కువ శబ్దం కలిగిన స్పీకర్లను ఏర్పాటు చేసుకోవాలి మండపాల్లో ఎట్టిపరిస్థితులలోను డిజెలను ఏర్పాటు చేయరాదన్నారు. గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలి. గణేష్ మండపాలకు వచ్చే భక్తుల దృష్టిలో వుంచుకొని మండపాలలో భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించాలి. గణేష్ మండపాల వద్ద అగ్ని ప్రమాదములను నివారించుటకు ముందు జాగ్రత్తలో భాగంగా దగ్గరలో బకెట్లలో నీళ్లు ఇసుక ఏర్పాటు చేసుకోవాలని, గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం, పాటలు పాడటంపై పూర్తిగా నిషేధమన్నారు. విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలని, పోలీసు అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు అందులో సంతకం చేస్తారని, మండపాల్లో ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లయితే తక్షణమే డయల్ 100 గాని లేదా 8712682035 నంబరు కు సమాచారం అందించాలని పేర్కొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం 5, సెప్టెంబర్ 2024

## హెడ్ ఆఫీస్ క్యాంటీన్‌లో మధ్యాహ్న భోజన సౌకర్యాన్ని, స్నాక్స్ సౌకర్యం పునఃప్రారంభించాలి

### హెడ్ ఆఫీసు లో క్యాజువల్ లేబర్ కొరకు మరుగు దొడ్ల నిర్మాణము చేయాలి

### ఎస్‌సిఎంకెఎస్(ఎబికెఎంఎస్-బిఎంఎస్) కార్పొరేట్ ఉపాధ్యక్షులు జీవి.కృష్ణారెడ్డి



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్)** – సింగరేణి హెడ్ ఆఫీస్ ఉద్యోగుల కోసం కార్పోరేట్ హెడ్ ఆఫీస్ క్యాంటీన్‌లో మధ్యాహ్న భోజన సౌకర్యాన్ని మరియు సాయంకాలం స్నాక్స్ సౌకర్యం పునఃప్రారంభించాలని ఎస్‌సిఎంకెఎస్ (ఎబికెఎంఎస్-బిఎంఎస్) కార్పొరేట్ ఉపాధ్యక్షులు జీవి.కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులు మధ్యాహ్నం బోజన చేయుటకు వసతి షెడ్లు నిర్మించాలని జిఎం (పర్సనల్) వెల్ఫేర్ ఆర్‌సి, జిఎం (సివిల్)లకు బుధవారం మెమొరాండం అందచేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి ఎబికెఎంఎస్, జెబిసిసిఐ, సిపిఆర్‌ఎంఎస్-ఎన్‌ఈ సభ్యులు పి.మాధవనాయక్ మాట్లాడుతూ కొత్తగూడెంలోనీ సింగరేణి కార్పొరేట్ హెడ్ ఆఫీస్ క్యాంటీన్‌లో గతంలో అల్పాహారంతోపాటు మధ్యాహ్నము భోజనము సరఫరా చేసేవారు. కోవిడ్-19 మహమ్మారి కారణంగా, కోవిడ్ ప్రోటోకాల్‌లను అనుసరించి క్యాంటీన్ మూసివేయబడిందని తెలిపారు. కోవిడ్ మహమ్మారి నుండి సాధారణ పరిస్థితులు వచ్చిన తర్వాత హెడ్ ఆఫీస్ యందు క్యాంటీన్ సదుపాయము ఏర్పాటు చేశారని, ఓపెన్ కాస్ట్ బొగ్గు గనుల్లో పనిచేస్తున్న కార్మికులకు మధ్యాహ్న భోజనం కూడా తిరిగి ప్రారంభింప చేశారని, సింగరేణి హెడ్ ఆఫీస్ కార్పొరేట్ నందు మధ్యాహ్నం భోజన మరియు సాయంకాలం స్నాక్స్ సదుపాయము వెంటనే ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. కార్పొరేట్ హెడ్ ఆఫీసు కొత్త భవనం, పాత భవనంలోని మరుగుదొడ్లను ఉపయోగించకుండా హెడ్ ఆఫీస్‌లోని కొంతమంది సిబ్బంది క్యాజువల్ లేబర్‌పై ఆంక్షలు/ప్రశ్నలు వేయడంపై ఆందోళనను వ్యక్తం చేశారు. ఈ అమానవీయ సంఘటనను కొంత కాంట్రాక్ట్ కార్మికులు యూనియన్ దృష్టికి వచ్చారని, ఉద్యోగులందరికీ చేసే పనితో సంబంధం లేకుండా, మరుగుదొడ్లు వంటి ప్రాథమిక సౌకర్యాలకు వినియోగంలో వివక్ష ఉండరాదని మేము గట్టిగా నమ్ముతున్నామన్నారు. ఒకే లక్ష్యం, ఒకే గమ్యం, ఒకే కుటుంబం అనే మన సింగరేణి నినాదం ఉండకూడని విజ్ఞప్తి చేస్తూ ఇది విషపూరితమైన పని వాతావరణానికి దారి తీస్తుంది కావున తగిన చర్యలు తీసుకొని మరుగుదొడ్లు నిర్మాణం చేయాలని కోరారు. హెడ్ ఆఫీస్‌లోని కాంట్రాక్ట్ కార్మికులకు మధ్యాహ్న భోజనం చేయడానికి వసతి లేక కొత్త భవనం యొక్క పార్కింగ్ ప్రాంతంలో భోజనం చేస్తున్నారని తెలిపారు. ఇక్కడ వాహనాల కదలిక కారణంగా చాలా దుమ్ము ఉంటుందని, ఆ దుమ్ములోనే కూర్చొని వారు భోజనం చేయడం చాలా భాధకరమని, కాంట్రాక్ట్ కార్మికులకు మధ్యాహ్న భోజనం చేయడానికి షెడ్లు నిర్మాణం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఉపాధ్యక్షులు బి.రాంసింగ్, కార్పొరేట్ ఉపాధ్యక్షులు ఊట్ల గణేష్, హెడ్ ఆఫీసు ఇంచార్జీ బి.సుందర్‌రావు, మోహన్‌రావు, ఠాకూర్, బాలకృష్ణ, ఇనపానూరి నాగేశ్వరరావు, డి.నిర్మల, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు మీరే సమాజ నిర్మాణానికి పునాది రాళ్ళు

### మోడ్రన్ ఇఖ్రా స్కూల్ కరస్పాండెంట్ షేక్ అబ్దుల్ బాసిత్






**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్)** – ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా సుభాష్ చంద్రబోస్ నగర్ రామవరంలోని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ టిచర్స్‌కు బుధవారం ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ దేశాన్ని ఏలే వారిని, ఇంజనీరిలను, డాక్టర్లను, శాస్త్ర వేత్తలను ఒక్కరేమిటి, సమాజాన్ని నడిపే ప్రతిఒక్కరినీ తయారు చేసేది ఉపాద్యాయులే, అలాంటి ఉపాధ్యాయులను గౌరవించాలన్నారు. వారే లేకపోతే నేటి మీ హౌదా ఎక్కడిది అన్నది ఆలోచించాలని, దేశ నిర్మాతలను చిన్న చూపు చూడవద్దని, వారిని జీతగాళ్ళగా చూడరాదని కోరారు. పిల్లలు మీరు ఎదిగే కొద్దీ సంబరపడే నిస్వార్థ జీవులు ఈ టిచర్లు అలాంటి పిల్లను కేవలం సంవత్సరంలో ఒక్కరోజు కాదు సంవత్సరం అంతా గౌరవంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అద్యాపకురాలు పర్వీన్‌సుల్తానా, శీరీషా, నీలాప్రసన్న, నుసరత్, సరస్వతీ, జేఫిషా, విజయలక్ష్మీ, అనితా, తదితరులు పాల్గొన్నారు.

## అధైర్యపడొద్దు అండగ ఉంటాం

### టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు





**కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్)**– రైతులెవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. బుధవారం పాల్వంచ మండలం దంతెలబోర, దంతెలబోర కాలనీలో పర్యటించిన ఆయన రైతులతో మాట్లాడారు. ఎవరు ఆందోళన చెందాల్సిన పనిలేదని తుఫాన్ నేపథ్యంలో జరిగిన నష్టాన్ని తట్టుకోవడం కష్టమని, సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన ఎకరానికి రూ.10వేలు చొప్పున ప్రతి ఒక్కరికి వచ్చేలా చూస్తానని, కౌలు రైతులకు అన్యాయం జరగకుండా అధికారులతో మాట్లాడతానన్నారు. ఆయన వెంట జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు ఎండి.కరీంపాషా, జయప్రకాష్‌యాదవ్, బొల్లం ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల కారణంగా ప్రజలు విద్యుత్ పట్ల జాగ్రత్తగా ఉండాలి

### విద్యుత్‌శాఖ సూపెరింటెండింగ్ ఇంజనీర్ జి.మహేందర్

**కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్)** – బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీవర్షాలకు తోడు ఈ నెల 4 నుండి 9 వరకు వాతావరణశాఖ భారీవర్షాలు ఉంటాయని అంచనాల నేపథ్యంలో వినియోగదారులు విద్యుత్ పట్ల జాగ్రత్తగా ఉండాలని నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ జి.మహేందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వర్షాలు కురుస్తున్నప్పుడు తడిసిన విద్యుత్ స్తంభాల స్టేవైరు/సపోర్టు వైరును, స్తంభాలను, తడిచిన విద్యుత్ ఉపకరణాలను తాకరాదని, తెగిపడిన, వేలాడుతున్న, వదులుగా, తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను తాకరాదని, గమనించిన వెంటనే సంబందిత విద్యుత్ సిబ్బందికి తెలియచేయాలని తెలిపారు. బట్టలు ఆరవేసే జి.ఐ దండెము వైర్ల పై నుండి విద్యుత్ వైర్లు వెల్లడం వలన విద్యుత్ వైర్లలో ఇన్సులేషన్ సరిగ్గా లేకపోవడం వలన దండెములకు విద్యుత్ సరఫరా అయ్యి షాక్ గురయ్యే ప్రమాదం ఉందని, ప్లాస్టిక్ దండెములను ఉపయోగించాలని కోరారు. అలాగే ఇంటి ముందు రేకులకు కూడా విద్యుత్ సరఫరా అయ్యే ప్రమాదం ఉందని, విద్యుత్ సరఫరా వైర్లను ఎట్టి పరిస్థితుల్లో దండెంలకు, రేకులకు తగలకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. ముఖ్యంగా రైతు సోదరులు తమ వ్యవసాయ అవసరాల నిమిత్తం, వ్యవసాయ పంపు సెట్లను వినియోగించినప్పుడు కరెంటు మోటార్లు, ఫుట్ వాల్వులు, సర్వీసు వైర్లకు ఇన్సులేషన్ విద్యుత్ ప్రసారం జరిగి ప్రమాదాలు జరుగుతున్నాయి. కావున, కరెంటు మోటార్లను కాని, పైపులను కాని, ఫుట్ వాల్వులను కాని ఏమరపాటుతో తాకకూడదన్నారు. వ్యవసాయ పంపుసెట్లను మరియు స్టార్టర్లను విధిగా ఎర్త్ చేయవలెనని, విద్యుత్ ప్రమాదాలు ఎర్త్ చేయబడని పరికరాల వల్లే జరుగుతాయన్నారు. రైతులు, వినియోగదారులు స్వయంగా తమ సొంత కరెంట్ పనులను చేసుకొని నిండు ప్రాణాలు కోల్పుతున్నారని, చాల బాధాకరమని , అర్హత కలిగిన ఎలెక్ట్రిషియన్ తో పనులు చేసుకోగలని విజ్ఞప్తి చేస్తున్నారు. చాల యాజమానులు పశువులను మేతకు తీసుకువెళ్ళినప్పుడు కరెంట్ ట్రాన్స్ఫార్మర్లు , స్థంబాలు దగ్గరికి వెళ్లకుండా కాపరి వాళ్ళు జాగ్రత్త వహించాలని కోరారు. సెల్‌ఫోన్ ఛార్జింగ్ పెట్టి తడి చేతులతో తాకి మాట్లాడం వలన షాక్‌కు గురై చనిపోతున్నారని, చార్జింగ్ బంద్ చేసి మాట్లాడవలసిందిగా వినియోగదారులను కోరారు. ఎవరికైనా పొరపాటున కరెంట్ షాక్ సంభవిస్తే దగ్గరలోని వ్యక్తులు షాక్‌కు గురైన వ్యక్తిని రక్షించాలన్న ఆతృతతో ప్రమాదం సంభవించిన వ్యక్తిని ముట్టుకోరాదు. షాక్‌కు గురైన వ్యక్తిని వేరు చేయడానికి విద్యుత్ ప్రవహించని (కర్ర, ప్లాస్టిక్ లాంటి) వస్తువులను వాడడమే సరియైన పరిష్కారం. వినియోగదారుల గృహాలలోని నాణ్యమైన వైరింగ్ లేకపోవడం వల్ల, నాసిరకం విద్యుత్ పరికరాలు వాడటం వలన, రైతులు స్విచ్ బోర్డు/మోటార్ స్టార్టర్‌ల దగ్గర భద్రత ప్రమాణాలు (ఎర్తింగ్) పాటించక పోవడం వలన విద్యుత్ ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయన్నారు. గ్రామీణ వినియోగదారులు తమ పరిధిలోని క్షేత్ర స్థాయి విద్యుత్ సిబ్బంది లైన్మెన్, లైన్ ఇన్స్పెక్టర్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ మరియు సబ్-ఇంజనీర్, సెక్షన్ ఆఫీసర్ గార్లను సంప్రదించి వారి సేవలను పొందండి. మీ నెలవారీ కరెంట్ బిల్లులో ముద్రించిన ఏఈ ఫోన్ నెంబర్ ముద్రించి ఉంటుందన్నారు. ఆ నెంబర్ ను సంప్రదించి సేవలు పొందవచ్చాని, విద్యుత్ అంతరాయానికి సంబంధించిన సమస్యలు ఉంటే ప్రజలు వాటి పరిష్కారం కోసం విద్యుత్ శాఖ ఏర్పాటు చేసిన 1912, 18004250028 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చాన్నారు.

## వైద్య్య వికటించి బాలుడు మృతి

### ఆర్‌ఎంపి ఇంటి ఎదుట మృతదేహంతో ఆందోళన





**పాల్వంచ రూరల్,సూర్య (మేజర్ న్యూస్)**– భద్రాద్రి కొత్త గూడెం జిల్లా పాల్వంచ మున్సిపా లిటీ పరిధిలోని శేఖరం బంజరకు చెందిన గుగులోతు జున్ను అనే నాలుగేళ్ల బాలుడు వైద్యం వికటించి మృతి చెందిన సంఘటన బుధవారం జరిగింది. స్థానికం గా కూలీ పనులు చేసుకుని జీవ నం సాగించే రమేష్, ఆశాలకు మారుడైన జున్ను రెండు రోజులుగా జ్వరంతో బాధపడుతున్నాడు. బాధితుడిని సమీపంలోని సోనియా నగర్ లో నివాసం ఉండే సతీష్ అనే ఆర్‌ఎంపి వైద్యుడి వద్దకు తీసుకువెళ్లి చికిత్స నిర్వహించారు. వైద్యుడు ఇంజక్షన్ చేసిన జ్వరం తగ్గకపోవడంతో కొత్తగూడెంలోని ఒక ప్రైవేటు వైద్యశాలకు తీసుకువెళ్లారు. ఆర్‌ఎంపీ వేసిన ఇంజక్షన్ ఇన్ఫెక్షన్ అయిందని బాధితుడిని మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తీసుకువెళ్లాలని కొత్తగూడెంలో వైద్యుడు సూచించారు. దీంతో జున్నును ఖమ్మం తీసుకువెళుతుండగా మార్గమధ్య లో మృతి చెందాడు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మృతదేహంతో ఆర్‌ఎంపి సతీష్ ఇంటి ఎదుట బైఠాయించి ఆందోళన చేశారు. అనంతరం తండ్రి రమేష్ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఆర్‌ఎంపి వైద్యుడు పై పట్టణ ఎస్సై సుమన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వరద ప్రాంతాల్లో ఉన్నత అధికారుల పర్యటన







ఖమ్మం జిల్లా లోని తిరుమలాయపాలెం మండల పరిధిలోని వరద ముంపు ప్రాంతాల్లో హౌసింగ్ బోర్డ్ డైరెక్టర్. పివి గౌతమ్ పర్యటన

**బాధితుల సహాయక, పునరావాస చర్యలపై ఆరా**

**సంపూర్ణ సాయం అందాలని అధికారులకు ఆదేశం**

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :** ఖమ్మం జిల్లా లోని తిరుమలాయపాలెం మండల పరిధిలోని రాకాసి తండా లో హౌసింగ్ బోర్డ్ డైరెక్టర్. పివి గౌతమ్ పర్యటన గ్రామాల్లో వరద బాధితులకు అందుతున్న సహాయం, తదితర సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాధితులకు అందించిన సరకులు, ఇతర సామగ్రిని పరిశీలించి, అధికారుల సేవలపై ఆరా తీశారు. ఎక్కడైనా ఎటువంటి ఇబ్బందులు తలెత్తినా తక్షణమే కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించాలన్నారు. అలాగే అన్ని ప్రాంతాల్లోని బాధితులకు సంపూర్ణ సేవలు అందించేందుకు అధికారులు, సిబ్బందిని నియమించామని, ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదన్నారు. వరదలు తగ్గుతుప్పటికీ ముంపు ప్రభావం పూర్తిగా తగ్గే వరకు ఆయా ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో. ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ ఎమ్మార్వో పివి రామకృష్ణ స్పెషల్ ఆఫీసర్ ఉదయశ్రీ గ్రామపంచాయతీ కార్యదర్శి అనుష తదితరులు పాల్గొన్నారు

# స్మార్ట్ కిడ్జ్‌లో ఎకో ఫ్రెండ్లీ గణనాధులు తయారీ












**చిట్టి చేతులతో పెద్ద సందేశం.**

**ఖమ్మం, సెప్టెంబర్ 4 :** స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో బుధవారం పర్యావరణహితంగా గణనాధులను పాఠశాల చిన్నారులు తయారు చేశారు. ఎకో ఫ్రెండ్లీ గణపయ్యాలనే పూజించాలని చాటి చెబుతూ పాఠశాల చిన్నారులు వివిధ ఆకృతులలో గణపయ్యలను తమ చిట్టి చేతులతో తయారు చేశారు. మట్టితో వివిధ ఆకృతులలో గణేష్ మహారాజును తయారు చేయడంతో పాటు ఆకులతో , కూరగాయలతో , పసుపు ముద్దలతో, పిండితో, రకరకాల కూరగాయలతో గణనాధులను తయారు చేశారు. చిట్టి చేతులతో పెద్ద సందేశాన్ని లోకానికి చాటి చెప్పడానికి పాఠశాల చిన్నారులు





వివిధ రూపాలలో రూపొందించిన గణనాధుల ప్రతిమలు అందరిని ఆకట్టుకుంటున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ పర్యావరణహితంగా గణేష్ ఉత్సవాలను నిర్వహించాలని కోరుతూ తమ పాఠశాల చిన్నారులు పర్యావరణహిత గణనాధులకు రూపకల్పన చేశారని తెలిపారు. గణేష్ ఉత్సవాలలో , గణేష్ నిమజ్జన వేడుకలలో పర్యావరణహితంగా ప్రజలు పూజలు నిర్వహించాలని కోరారు. ప్రకృతికి కోపం వచ్చినప్పుడు ఎంతటి విధ్వంసమైనా కలుగుతుందని ప్రస్తుత సంఘటనలు రుజువు చేస్తున్నాయని అందుకే ప్రకృతిని కాపాడాలని, ప్రకృతిని రక్షిస్తేనే ప్రకృతి మనలను రక్షిస్తుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మా సేవలను గుర్తించి ఉద్యోగాలు కొనసాగించండి



**గురుకుల అసిస్టెంట్ కేర్ టేకర్స్(ఏసీటీ)**

**గురుకుల జోనల్ సమన్వయ అధికారి స్వరూపరాణి కి వినతి**

**10 సంవత్సరాలుగా సెలవులు లేకుండా తక్కువ వేతనంతో ఎక్కువ పనిచేస్తున్నాము**

**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):** గత 10 సంవత్సరాలుగా అన్ని అర్హతలు ఉండి ఎటువంటి కాంపిటేటివ్ పరీక్షలకు ప్రిపరేషన్ చేసుకోవడానికి అవకాశం లేకుండా, తక్కువ వేతనానికి సెలవులు లేకుండా ఎక్కువ సమయం కేటాయించి, కరోనా లాంటి భయంకర సమయంలో కూడా గురుకుల పాఠశాల, కళాశాలలో పనిచేశామని మా సేవలను గుర్తించి అసిస్టెంట్ కేర్ టేకర్స్(ఏసీటీ)గా మా ఉద్యోగాలు కొనసాగించాలని గురుకుల జోనల్ సమన్వయ అధికారి స్వరూపరాణి ని కలసి బుధవారం అసిస్టెంట్ కేర్ టేకర్స్(ఏసీటీ) వినతిపత్రం అందజేశారు. అందుకు జెడ్సీవో స్వరూపరాణి సానుకూలంగా స్పందించి గురుకుల సెక్రటరీ దృష్టికి తీసుకువెళ్లి తన వంతుగా న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కేర్ టేకర్స్(ఏసీటీ) మాట్లాడుతూ... గురుకుల విద్యాసంస్థల్లో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులను తొలగించాలని గురుకుల కార్యదర్శి ఒక్కరోజులో తీసుకున్న నిర్ణయం అయోమయానికి గురిచేసిందని, ఎటువంటి లోపాలు లేకుండా తక్కువ వేతనానికి గురుకులాల్లో పనిచేస్తున్నామని, సమాచారం ఇవ్వకుండా ఒక్కరోజులో అన్యాయంగా మమ్ములను తొలగించి మా కుటుంబాలను రోడ్డును పడేయడం న్యాయం కాదన్నారు. తక్షణమే మమ్ములను ఉద్యోగాల్లోకి తీసుకొని మాకు న్యాయం చేయాలని, లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా అందరిని క్రోడీకరించి, పోరాడి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఉద్యోగాలు సాధించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో దార మమత, సుజాత, లత, కొరకొప్పుల సునీత, వీర నాగమణి, సుశీల, దుర్గ, సరస్వతి, శిరీష, మందుల రమాదేవి, అనిత తదితరులు పాల్గొన్నారు.

# పశువుల కాపరులును రక్షించటానికి రిస్క్యూటీం అందుబాటులో ఉంది

**కొద్దిసేపట్లోనే పశువుల కాపరులందర్నీ అందరినీ రక్షిస్తాం-ఎమ్మెల్యే కూనంనేని.**



**పాల్వంచ//రూరల్:** దంతలబోరు గ్రామం వద్ద కిన్నెరసాని, ముర్రేడు వాగు మధ్య వరద వల్ల పశువుల కాపరులు చెక్కుకున్నారు. విషయం తెలుసుకున్న కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు హుటా హుటిన దంతలబోరు గ్రామాన్ని చేరుకొని కిన్నెరసాని వరదలో చిక్కుకున్న వారికి అందుతున్న సహాయక చర్యలను పరిశీలించారు. ఎన్డీఆర్ఎఫ్ బృందం రిస్క్యూ పనులు మొదలుపెట్టగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ తో కలసి ఎన్ డి ఆర్ ఎఫ్, ఇతర సిబ్బందితో అక్కడ ఉన్నటువంటి పరిస్థితిని ఫోన్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. పశువుల కాపరులందర్నీ సురక్షితంగా బయటికి తీసుకురాటానికి అన్ని ప్రయత్నాలు కొనసాగిస్తున్నామని, ఇప్పటివరకు ఆరుగురు అడ్డుకు చేర్చడం జరిగిందని ఎంఎల్ఏ కూనంనేని తెలిపారు.